
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 21, డిసెంబర్ 2024 16 పేజీలు







## ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తి చేయాలి

16లో...

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



## సిలబస్ పూర్తిపై.. ఫోకస్

ఇంటర్, టెన్త్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదల

కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

మెరుగైన ఫలితాల సాధనకు కృషి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) ప్రభుత్వం పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల టైం టేబుల్ ను విడుదల చేయడంతో సిలబస్ పూర్తి చేసేందుకు ఉపాధ్యాయులు, లెక్చరర్లు కసరత్తు చేస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధనపై దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలల కళాశాలల భవిష్యత్తు ఫలితాలపై ఆధారపడి ఉండడంతో లెక్చరర్లు తమ వంతు కృషి చేస్తున్నారు. ఈ నెలాఖరు వరకు సిలబస్ పూర్తి చేసేందుకు శ్రమిస్తున్నారు. జనవరిలో విద్యార్థులకు టెస్టులు నిర్వహించి పరిజ్ఞానాన్ని పరిశీలించనున్నారు. మార్చి ఐదు నుంచి ఇంటర్ మీడియట్ వార్షిక పరీక్షలు, మార్చి 21 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 31 ప్రభుత్వ జూనియర్ కళాశాల లు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఏడు, నల్లగొండ జిల్లాలో 13, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలలో ప్రత్యేక తరగతులు కూడా ఇస్తున్నారు. ఉదయం కళాశాల సమయానికి ముందు, కళాశాల సమయం వేసిన తర్వాత ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా ఎంసెట్ కోచింగ్ కూడా ఇస్తున్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ సీట్లు కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలల

2వ పేజీలో..




## పదేండ్ల రిజర్వేషన్లకు చెక్

భువనగిరి, ప్రభాతవార్త : పదేండ్ల రిజర్వేషన్‌పై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చెక్ పెట్టే అడుగులు వేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో పదేండ్ల పాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లను అమలు చేస్తూ పచ్చజెండా ఊపింది. ఈ చట్టంలో భాగంగా 2019లో తొలి విడత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించారు. జనవరి 01న స్థానిక సంస్థల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికి 21,25,30వ తేదీల్లో మూడు విడుతలుగా ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఫిబ్రవరి 01న పదవి బాధ్యతలను స్వీకరించారు.



ఇదిలా ఉండగా ... జనాభా లెక్కలు జరగకపోవడంతో గత దశాబ్ద కాలంగా 2011లో జరిగిన సెన్‌సెస్ లెక్కలతోనే సర్పంచ్, వార్డు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సైతం 2011 జనాభా లెక్కల పైనే రిజర్వేషన్‌లను కేటాయించి రొటేషన్ పద్ధతుల్లో స్థానిక సంస్థలకు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తుంది. 2020లో నూతన పంచాయతీరాజ్‌చట్టాన్ని రూపకల్పన చేసినా వాటిలో సవరణలు చేసి

-స్థానిక సంస్థల్లో మారుతున్న రిజర్వేషన్‌లు

-రొటేషన్ వైపు అడుగులు వేస్తున్న ప్రభుత్వం

-ఆశావాహుల అంచనాలు తారుమారు

-గల్లీగల్లీల్లో స్థానిక సంస్థల నిర్వహణపై చర్చ

2లో..

## సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

8వ పేజీలో...



జిల్లా యస్.పి శరత్ చంద్ర ప వార్

ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి..

అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి

జిల్లా ప్రజలకు క్రిస్మస్, సంక్రాంతి శుభాకాంక్షలు

జిల్లా ఎస్పి

## శిధిలావస్థలో అంగన్వాడీ కేంద్రం



16వ పేజీలో...

## తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పదకొండవ రోజు నిరవధిక సమ్మె

8వ పేజీలో..

# పదేండ్ల రిజర్వేషన్‌లకు చెక్

(మొదటి పేజీ తరువాయి..)

పదేండ్ల రిజర్వేషన్‌కు చెక్ పెడుతూ రొటేషన్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసింది. ఇందుకు అవసరమైన చట్టరూపకల్పన సైతం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలోనే ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... ఉమ్మడి జిల్లాల్లో 1540 గ్రామపంచాయతీలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 1770కు చేరింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీలు ఉండగా .. ఇటీవల ప్రభుత్వం మరో 27 గ్రామపంచాయతీల పెంపుకు జీవో విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే నల్గొండ జిల్లాలో ప్రస్తుతం 844 గ్రామపంచాయతీలు ఉండగా .. మరో 12 సర్పంచ్ స్థానాలు పెంచడంతో 856కు చేరింది. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు ఉండగా మరో 11 సర్పంచ్ స్థానాలను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటూ అందుకు సంబంధించిన గెజిట్‌ను విడుదల చేయడంతో ఆ జిల్లాలో గ్రామపంచాయతీల సంఖ్య 486కు చేరింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు మండలంలో బైరాన్‌నగర్ బొమ్మలరామారం మండలంలో ఖాజీపేట, మోటకొండూర్ మండలంలో హబీబ్‌నగర్, పెద్దబావి, తుర్కపల్లి మండలంలో పూజవాణికుంట తండా, ఇంద్రానగర్‌లో నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాయి. సూర్యాపేట జిల్లాలో మండలం గుర్రంతండా, సూర్యాపేట మండలంలో రూపాతండా, అజ్మీరాతండా, ఎక్‌లాస్కాన్‌పేట, జానపల్లి, లాల్‌లక్ష్మపురం, దుబ్బతండా, జబ్బుతండా, కొండాయిగూడెం, గుట్టకిందతండాలు నూతనంగా ఏర్పడ్డాయి. అదే నల్గొండ జిల్లాలో చందంపేట మండలంలోని బండమీదితండా, మల్లచెల్మల, అంజీపురం, బాలాజీతండా, దేవరకొండ మండలం, గొల్లపల్లి, గిరిజానగర్, దిండి మండలం కటికబండతండా, కొండమళ్ళేపల్లి మండలం, పకీర్‌పురం, నేరేడుగొమ్ముల మండలం సుద్దబాయితండా, జోడుబావితండా, పీఏపల్లి మండలం, పోతురెడ్డిపల్లి, సింగరాజుపల్లి, రంగారెడ్డిగూడెం, మదారిగూడెం, గండమీదితండా, పిల్లిగుండ్లతండా, మునిగొండ మండలం బీరెల్లిగూడెం, కాజీవారిగూడెం, అనుముల మండలం, కుపాస్‌పల్లి, రాజీవారిగూడెం, గుర్రంపూడి మండలం, కట్టవారిగూడెం, పెద్దాపురంలో పుల్యాతండా, సంగారం, తిరుమలాసాగర్‌లోని చిన్నచెవ్వునుతండాలు, నూతన గ్రామపంచాయతీలుగా రూపుదిద్దుకున్నాయి. నల్గొండ జిల్లాలో 855 గ్రామపంచాయతీల్లో 7392 వార్డుల్లో సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీల్లో వాటి పరిధిలో 4388 వార్డుల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీ వాటి పరిధిలోని 3698 వార్డుల్లో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తులు ముమ్మరం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 2020లో నూతనంగా పచ్చజెండా ఊపిన పంచాయతీరాజ్ చట్టాలను అనుసరించి ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఎస్సీ జనాభా కలిగి ఉన్నారో సదరు గ్రామాలను ఎస్సీలకు రిజర్వ్ చేశారు. ప్రస్తుతం రొటేషన్ పద్ధతిలో ప్రభుత్వం ఎన్నికలకు పోయేందుకు కసరత్తు చేస్తున్న సందర్భంలో 2020లో నిర్వహించిన ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వ్ గ్రామాలను వదిలి పెట్టి 2011 జనాభా లెక్కల ప్రకారం మిగిలిన గ్రామాల్లో ఎక్కడైతే ఎస్సీ జనాభా ఎక్కువ ఉంటే సదరు గ్రామాల్లో ఎస్సీలకు దక్కాల్సిన గ్రామాలు రిజర్వ్ కానున్నాయి. ఉదాహరణకు గుండాల మండలంలో 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 2011 జనాభా లెక్కల ప్రకారం మండలంలోని వంగాల, పాచిళ్ళ, బండకొత్తపల్లి, గరుడాపురం గ్రామాలు ఎస్సీ జనాభా అధికంగా ఉన్నందున సదరు గ్రామపంచాయతీలు ఎస్సీ కేటగిరికే రిజర్వ్ అయ్యాయి. ప్రస్తుతం ప్రభుత్వం రొటేషన్ పద్ధతిల్లో ఎన్నికలకు వెళితే ఇదే మండలంలోని అనంతారం, కొమ్మాయిపల్లి, తుర్కలాషాపురం, మరిపడగ గ్రామపంచాయతీలకు ఎఫ్‌సీలకు రిజర్వ్ అయ్యే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. రిజర్వేషన్‌లపై మరో రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం స్పష్టత ఇవ్వనుంది.

# సిలబస్ పూర్తి పై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులు సాధించే విధంగా విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ఇప్పటినుంచే దృష్టి సారించాడు. విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించటం పూర్తయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు గాను ప్రత్యేక తరగతులు నవంబర్ మొదటి వారంలోనే ప్రారంభించారు. ప్రత్యేక తరగతులు ఉదయం, సాయంత్రం సబ్జెక్టుల వారీగా నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 229, సూర్యాపేట జిల్లాలో 217, యాదాద్రి భువనగిరి జిల్లాలో 171 ఉన్నత పాఠశాల లు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి సిలబస్ పూర్తి గావించి జనవరిలో రివిజన్ చేసి ఫిబ్రవరిలో ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించేందుకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే మెరుగైన ఫలితాలు సాధించాలి. ఇప్పటికే ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అంతంతమాత్రంగానే ఉంది.

పదవ తరగతి పరీక్ష మాత్రం ఒకటే రోజు భౌతిక శాస్త్రం, బయాలజీ పరీక్ష నిర్వహిస్తారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సంవత్సరం వరకు ఇంటర్నల్ మార్కులు కొనసాగించనున్నారు.

ఒక్కొక్క సబ్జెక్టుకు 20 మార్కులు చొప్పున ఇంటర్నల్ మార్పులు ఇస్తారు. 80 మార్కులకు ప్రశ్నాపత్రం ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ పరీక్షలు సమీపిస్తుండడంతో సిలబస్ పూర్తి చేసే పనిలో ఉపాధ్యాయులు ఉన్నారు

## అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు కించపరిచేలా ఉన్నాయి

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబరు20, ప్రభాతవార్త:*

రాజ్యసభలో జరిగిన చర్చలో అంబేడ్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను కించపరిచేలా ఉన్నాయని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. రాజ్యాంగం75వ వార్షికోత్సవం సంధర్భంగా బిఆర్ అంబేడ్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల కు నిరసంగా శుక్రవారం మండలం లోని అమరవరం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు . ఆనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం గురించి అమిత్ షా వ్యాఖ్యలు మనువాద దృక్పథాన్ని బయటపెట్టారని, అంబేడ్కర్ స్ఫూర్తి బాటలో నడిచే వారిని అవమానించారని ఆరోపించారు. ప్రధాని మోడీ అమిత్ షాను సమర్ధించిన విధానం అన్యాయమని పేర్కొన్నారు. అమిత్ షా తన మంత్రి పదవి కి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బేషరుతుగా భారతదేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిపియం నాయకులు షేక్ ఖాసిం,షేక్ సైదా, కందుల వీరస్వామి,యాసారపు చిన్న, వెంకయ్య సైదులు,నాగేంద్రబాబు, యేసు, గోపి శ్రీను ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమంలో రామకృష్ణ పాత్ర మరువలేనిది

*గరిడేపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

: మలిదశ తెలంగాణ ఉద్య మంలో లింగబోయిన రామకృష్ణ చురుకైన పాత్ర పోషించారని ఉద్యమంలో ఆయన సేవలను తెల oగాణ చరిత్ర మరిచిపోదని మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు స్వర్గీయ లింగబోయిన రామకృష్ణ కుటుంబాన్ని ఆయన శుక్రవారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం ఊవెత్తిన ఎగిసిన సమయంలో ఈ ప్రాంతంలో రామకృష్ణ తనదైన శైలిలో పాత్ర పోషించి ఉద్యమ స్ఫూర్తిని యువతలో నింపారని తెలిపారు. రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందడం ఈ ప్రాంతంలోని బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, చిట్టిబాబు నాయక్, సర్వారం సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి సుబ్బిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు పెండెం వీరయ్య గౌడ్, హేమ్లా నాయక్ మాజీ ఎంపిటిసి కడప ఇసాక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎడవెల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు

## సహకార సంఘాన్ని సందర్శించిన నాబార్డ్ అధికారులు

*గరిడేపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రాయి నిగూడెం సహకార సంఘం కారా ్యలయాన్ని శుక్రవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా సప కార సంఘం పనితీరును వారు పరిశీలించారు. సంఘం పరిధిలో ఉన్న రైతుల వివరాలను సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందుతున్న వివిధ రకాల సేవలను వారు పరిశీలించారు. రైతాంగానికి సహకార సంఘానికి మధ్య ఉన్న సమన్వయాన్ని అడిగి తెలుసుకున్నారు వ్యవసాయ సంబంధిత ఎలాంటి సేవలను పొందుతున్నారో రైతులను అడిగి వివరాలు సేకరించారు. సంఘం మరింత అభివృద్ధి చెందేందుకు నాబార్డ్ అధికారులు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం నాబార్డ్ అధికారులను రాయని గూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాబార్డ్ అధికారులు ఆదిత్యానికం, స్వప్నిల్, నల్గొండ జిల్లా మేనేజర్ ఎం శ్రీనివాస్, నేరేడుచర్ల బ్రాంచ్ మేనేజర్ సతీష్, రాయినిగూడెం సహకార సంఘం సీఈవో నిడిగొండ కనకయ్య, సిబ్బంది అంజి, శ్రీనివాస్, హరీష్, వెంకటేశ్వర్లు, సాయిలు తదితరులు పాల్గొన్నారు

## కొండముచ్చుకు సాంప్రదాయంగా అంత్యక్రియలు చేసిన గ్రామస్తులు.

*రాజాపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో మరణించిన కొండముచ్చు (కొండెంగ) కు గ్రామస్తులు సాంప్రదాయంగా అంత్యక్రియలు చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన కొండముచ్చుకు పాడేకట్టి డప్పు చప్పుళ్లతో కొండముచ్చు మెడలో పూలమాలవేసి, పైన వస్త్రం కప్పి ఊరేగింపుగా స్మశాన వాటిక వద్దకు తీసుకెళ్లి ఖననం చేశారు. సాంప్రదాయంగా వస్తున్న ఆచారాన్ని బసంతపురం గ్రామంలో ప్రజలు నిర్వహించి తమ ప్రేమను చాటుకున్నారు.

## పల్లకి సేవ సందర్భంగా అన్నదానం చేసిన కనకరాజు

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

రాజపేట మండలం దూది వెంకటపురం గ్రామంలో అయ్యప్ప స్వామి పల్లకి సేవ శుక్రవారం నిర్వహించారు. 16 ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. ఈ కార్యక్రమం సందర్భంగా నక్కిర్త కనకరాజు అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గోపాల్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్కిర్త కనకరాజును పలువురు అభినందించారు.

## రాజపేటలో మృతురాలి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం.

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రానికి చెందిన బిర్రు పెద్ద శ్రీను తల్లి బిర్రు లలిత ఇటీవల మరణించగా జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు ..5,000 ఆర్థిక సాయం చేశారు. కుటుంబాన్ని పరామర్శి ంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, దాచేపల్లి శ్రీనివాస్, జన్నె సిద్ధులు, శంకర్, బీరప్ప, ఎక్కల దేవి శ్రీహరి, కుమ్మరి లక్ష్మణ్, కోయ మధు, మార్క శివకుమార్ తదితరులున్నారు. జై శ్రీరామ్ ఫౌండేషన్ ఉదారత పట్ల పలువురు అభినందించారు. బిరు శ్రీను కుటుంబ సభ్యులు బిర్రు బాలకిషన్ తదితరులు ఉన్నారు.

## ఇరుముడితో శబరి కి బయలుదేరిన చల్లూరు స్వాములు.

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*



రాజాపేట మండలం చల్లూరు గ్రామం నుండి శుక్రవారం అయ్యప్ప మాల ధారణ భక్తులు ఇరుముడి కట్టుకుని శబరిమల బయలుదేరారు. అయ్యప్ప స్వాములు సత్యనారాయణ గురుస్వామి, వెంకటేష్ గురుస్వామి, సామల రమేష్ గురుస్వామి. బొంత సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరి యాత్ర కు బయలు దేరారు. ఈ సందర్భంగా ఆలయంలో ఇరుముడి కట్టుకొని ప్రదర్శనగా స్వామివారి నామస్మరణతో ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు.

## హరిజనవాడ పాఠశాల బదిలీ టీచర్లకు ఘన సన్మానం

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినిలు కరుణ మంగలకు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ , గౌరవ అతిథిగా రాజపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత , తాజా మాజీ మండల్ నోడల్ అధికారి బూరుగు మహేందర్ రెడ్డి , రిటైర్డ్ మండల విద్యాధికారి బల్ల దామోదర్ , రిటైర్డ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి , రామలింగాచారి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. బదిలీపై వెళ్లిన ఇద్దరు టీచర్లను పలువురు శాలువా, జ్ఞాపక, పుష్పగుచ్ఛం, పూలమాలతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్ సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమానికి ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేశారు.

# బైకుల చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు



సుమారు పది లక్షల విలువచేసే 17 మోటార్ సైకిల్ లు స్వాధీనం

వివరాలు వెల్లడించిన దేవరకొండ డీఎస్పి గిరిబాబు

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** కొండమల్లేపల్లి మండలంతో పాటు దేవరకొండ, గుడిపల్లి, గుర్రంపోడు, చింతపల్లి మండలాలలో తరచూ వాహనాలు పోతున్నట్లు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి దిగిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితులను పట్టుకున్నారు వారి వద్ద నుంచి 10 లక్షలు విలువ చేసే 17 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరచుకొని దొంగల ముఠాను అరెస్టు చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో డిఎస్పి గిరిబాబు మీడియా సమావేశంలో వెల్లడించిన నిందితుల వివరాల ప్రకారం భక్తోజు శివ తండ్రి రవి, వయస్సు 19 సంవత్సరాలు, చింతపల్లి గ్రామం, రెండు గౌతమ్ తండ్రి నగేష్ , వయస్సు 19 సంవత్సరాలు నివాసం చింతపల్లి, వరికుప్పల అశోక్ తండ్రి వెంకటయ్య, వయస్సు 19 సంవత్సరాలు నివాసం చింతపల్లి గ్రామం, సురకారపు శివ తండ్రి రమేష్, 19 సంవత్సరాలు, నివాసం చింతపల్లి సంబందించిన దొంగలు పోలీసు లకు పట్టు బడ్డారు. ఈ సందర్భంగా డీఎస్పీ గిరిబాబు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో కొండమల్లేపల్లి, చింతపల్లి,గుడిపల్లి మరియు దేవరకొండ ప్రాంతాలలో వరుస బైక్ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాలతో దేవరకొండ డిఎస్పి నేతృత్వంలో



కొండమల్లేపల్లి సిఐ మరియు ఎస్ఐ వారి టీం ప్రత్యేక బృందంగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో బైకుల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను గుర్తించారు. శుక్రవారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు వాహనాల తనిఖీలో భాగంగా కొండమల్లేపల్లి చౌరస్తాలో పైన పేర్కొన్న బైక్ దొంగల ముఠాను పట్టుబడి చేసి వారిని విచారించగా కొత్త విషయాలు విషయాలు బయటకు వచ్చాయి, ఇట్టి దొంగలు ముఠాగా ఏర్పడి జల్సాలకు, చెడు అలవాట్లకు బానిసై రాత్రి సమయంలో ఇంటి ముందల ఓపెన్ ఏరియాలలో పార్కు చేసిన బైకులను టార్గెట్ చేసి వారి వద్ద తెచ్చుకున్న ఫెక్ కి ద్వారా బైకులను దొంగిలించారు. పట్టు బడ్డ దొంగలు కొండమల్లేపల్లి , గుడిపల్లి ,దేవరకొండ,చింతపల్లి మాడుగుల మరియు యాచారం మండలాల పరిధిలో సుమారు 17 బైకులు దొంగిలించినారు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి వారి వద్ద నుండి వారి సుమారు పది లక్షల విలువ చేసే 17 బైక్ లను స్వాధీనపరచుకున్నారు.ఈ కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ, ఎస్సైలు రామ్మూర్తి, నరసింహులు మరియు వారి క్రైమ్ సిబ్బంది హేము నాయక్, భాస్కర్, వెంకటేష్, శేఖర్ రెడ్డి మరియు హోంగార్డు లక్ష్మయ్య, రమేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందించారాని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

### కల్వర్టును ఢీకొట్టిన.. కావేరి ట్రావెల్స్ బస్సు

-ఇద్దరికి తీవ్రగాయాలు, మరో 8మందికి స్వల్ప గాయాలు



**మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త** ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కెనాల్ కల్వర్టును ఢీకొట్టగా పలువురు గాయ పడ్డారు. ఈ ఘటన శుక్రవారం తెల్లవారుజామున మిర్యాలగూడ పట్టణం లోని నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై నందిపాడ్ జంక్షన్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు, టూటౌన్ సిఐ పి.నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.. ఏపిలోని ప్రకాశం జిల్లా కందుకూరు నుండి వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు 30మంది ప్రయాణీకులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈ క్రమంలో మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడ్ సమీపంలోకి చేరుకోగానే..డ్రైవర్ నిద్రమత్తు కారణంగా రోడ్డు పక్కకు వేగంగా దూసుకెళ్లి కల్వర్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన కిలారి మాధవరావు, 8ఏళ్ల షాహిదాలు తీవ్రంగా గాయపడగా వీరిని హైదరాబాద్ లోని ప్రైవేట్ అసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలపాలైన మరో 8మందిని మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగార్జున చెప్పారు.

## సాగర్ లో ఆటో కార్మికుల ముందస్తు అరెస్ట్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 20*

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ ముట్టడి సందర్భంగా శుక్రవారం విజయపురి టౌన్ పోలీసులు ఆటో కార్మికుల ముందస్తు అరెస్టు చేశారు,ఈ సందర్భంగా కౌన్సిలర్ రమేష్ జి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత బస్సు స్కీంతో నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఇప్పటివరకు ఆటో డ్రైవర్లకు ఎలాంటి సహాయం, అందించక పోవడంతో నిరసనగా శుక్రవారం అసెంబ్లీ ముట్టడి ఆటో జేఏసీ నాయకులు, చేపట్టారు, ప్రభుత్వం ముందస్తు అరెస్టులు,చేయించడం సరికాదని ఆయన అన్నారు, ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ఏడాదికి రూ.12వేలు ఇస్తామని అమలు చేయకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్ పి సత్యనారాయణ రామ



స్వామి పల్లవోలు శ్రీను ఆటో యూనియన్ నాయకులు టిఆర్ఎస్ ఆటో కార్మిక జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు నూకం శ్రీను షేక్ మన్సూర్ జి వెంకటేశ్వర్లు బి అంజి మంత నాయక్ టి శ్రీను వేముల నాగరాజు డి శరత్ జి సాగర్ జటావత్ ముని నాయక్ ఎన్ శ్రీను ఐ ఎన్ టి యు సి నాయకులు బద్రి విజయ్ కిషోర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వాహనం ఢీ వ్యక్తి మృతి


*త్రిపురారం. ప్రభాతవార్త:*



గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్నిఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన మర్రి దుర్గయ్య (45) నీలాయి గూడెంలోని తన బంధువుల ఇంట్లో జరుగుతున్న ఐదవ రోజు చిన్న దినకర్మలకు హాజరై వెళ్తుండగా నీలాయి గూడెం శివారు దోమల బండ వద్ద గుర్తు తెలియని వాహనం ద్వి చక్రవాహనాన్ని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య మంగమ్మ, వివాహితులైన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి దంపతులు

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 20:*



తిరుమలగిరి సాగర్ మండలం, కొంపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మునగాల సైదయ్య నాగలక్ష్మిల ఆహ్వానం మేరకు అల్వాల అడ్డరోడ్డు లోని శుభం ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ మహోత్సవంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు మునగాల అంజలి ప్రశాంత్ లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి దంపతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, డిసిసిబి బ్యాంకు వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, గాలి ప్రభాకర్ రెడ్డిచంద్రకళ,చామల జయంత్ రెడ్డి, చామల మధుసూదన్ రెడ్డి దంపతులు,బుసిరెడ్డి మట్టారెడ్డి దంపతులు, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,పల్ రెడ్డి శ్రీనివాస రెడ్డి, నితిన్, వెంకన్న యాదవ్, కొంపల్లి, కొత్తపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరి రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన ఓబిసి అధ్యక్షులు జంగయ్య

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 20*

నాగార్జునసాగర్ లో నూతన రక్త పరీక్ష కేంద్రాన్ని నందికొండ కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు జంగయ్య శుక్రవారం ప్రారంభించారు,నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గాంధీ బజార్ సమీపం లో నూతనంగా ఈశ్వరి రక్త పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్య క్రమానికి కాంగ్రెస్ నాయకులు జంగయ్య,రిబ్బన్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు, అనంతరం డాక్టర్ శ్రీనివాస చారి,నాగార్జున పేట మాజీ సర్పంచ్ రవి నాయక్,రంగ నాయక్, సామాజిక కార్యకర్త గిరి,తదితరులు శంకర్ కు శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా పట్టణ ఓబిసి అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అతి తక్కువ ధరలోనే రక్త పరీక్ష కేంద్రాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు,ప్రజల ఆరోగ్యాలకు మెరుగైన రక్త పరీక్షలు అవసరం, అందుకు అన్ని రకాల రక్త పరీక్షలు ఈశ్వరి డయాగ్నోస్టిక్ సెంటర్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉపాధ్యాయుడి సస్పెన్షన్

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని రాజేంద్రనగర్ మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న ఎన్. వెంకన్న( స్పెషల్ గ్రేడ్ టీచర్) సస్పెన్షన్ కి గురైనట్లు మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎన్. వెంకన్న విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హ జరవడంతో ఆయన వేతనం నిలుపుదల చేయడంతో పాటు తనతో సహ జిల్లా విద్యాశాఖా ధికారి షో కాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ అతని పద్ధతిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పాఠశాల సక్రమ నిర్వహణలో భాగంగా ఆయనను జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పటిష్టతతో పాటు విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సామర్థ్యాల పెంపు, నిర్ణిత సమయంలో పాఠ్య ప్రణాళిక పూర్తి, విద్యార్థుల సంఖ్య పెంచడం,మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర లక్ష్యాలతో విద్యాశాఖ పనిచేస్తుందని అందులో భాగంగానే ఉపాధ్యాయుల విధుల సక్రమ నిర్వహణతో పాటు, సమయపాలన పాటించకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన, ముందస్తుపు అనుమతులు లేకుండా పాఠశాలలకు గైర్హా జరైతే శాఖా పరమైన చర్యలు తప్పవ న్నారు.

# ఏఐఎస్ఎఫ్ నాయకుల ముందస్తు అరెస్టు

**మునగాల డిసెంబరు 20 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న మండల ఏఐఎస్ఎఫ్ నాయకుల్ని స్థానిక పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు, చలో అసెంబ్లీ ముట్టడికి తరలి వెళుతున్న తమను అరెస్టు చేయడం పట్ల స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ ముందు తమ నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని గురుకులాలలో విష తుల్య ఆహారంతో అనారోగ్యానికి గురవుతున్న వరస ఘటనలపై సమగ్ర విచారణ నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కు తీసు



కోవాలని, మెగా డీఎస్సీ నిర్వహించాలని, వసతి గృహాలకు గురుకులాలకు మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయాలని అన్నారు ఎన్నికల హామీలో విద్యార్థులకు రేవంత్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఉచిత ల్యాప్ టాపులు స్కూటీలు పంపిణీ చేయాలని డిమాండ్లతో చలో అసెంబ్లీకి తరలి వెళ్తున్న విద్యార్థుల్ని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా ముందస్తుగా అరెస్టు చేస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలనుకోవడం సరైనది కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అమరోజు చందు, కే వాసు, శివ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కు తరలుతున్న ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్టు

**మునగాల డిసెంబర్ 20 ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో రోడ్డున పడ్డ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న మునగాల మండల ఆటో డ్రైవర్లని స్థానిక పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ జానీమియా మాట్లాడుతూ, అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా రేవంత్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తం,గాఆటో డ్రైవర్ల మరియు ఓనర్ల రోడ్డున పడ్డారని, ఆదుకోవలసిన రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరకాలం గడుస్తున్న తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోవడం పట్ల రాష్ట్ర వ్యాప్త ఆటో వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్తున్న తమను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడం కార్మిక ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. రోడ్డునబడ్డ ఆటో కార్మికులకు ఒక్కొక్కరికి 12,000 బకాయి పడ్డ రేవంత్ ప్రభుత్వం తక్షణమే అట్టి నిధులను విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తంగేళ్ల వెంకన్న, లింగయ్య, లాలు, కోటి, మెరిగేకర్ణాకర్, శివయ్య, రాజు, రఫీ, కర్ణాకర్, వీరస్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి నుండి అమీత్ షాను తొలగించాలి

**నడిగూడెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త.**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుండి వెంటనే తొలగించాలని ప్రజా సంఘాలు,పలు రాజకీయ పార్టీ ల ఆధ్వర్యంలో నడిగూడెంలో అంబేద్కర్ విగ్రహ వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి సుధీర్, దున్న శ్రీనివాస్,దున్నా లింగయ్య, కంభంపాటి శ్రీనివాస్, మేరిగ శ్రీరామ్, సిపిఎం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ షేక్



లతీఫ్ బాబు, పుట్టా అంజయ్య,పుట్టా అంజయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు బూరుగడ్డ థామస్, ప్రజా సంఘాల నాయకులు కుంభజడ నరేష్,ఎంఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**నడిగూడెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లను పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ గంధమళ్ళ . అజయ్ కుమార్, వ్యవసాయధికారి రాయపు దేవ ప్రసాద్, స్థానిక సీ ఎస్ ఐ పాస్టర్ రెవరెండ్ పి. కేయిన్ సుధాకర్ దాసు, దున్న శ్రీనివాస్, మొలుగూరి గోపి, బెల్లంకొండ సత్యనారాయణ, కుంభజడ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ ఛాంపియన్ పోటీలకు ఎంపికైన కిట్స్ కళాశాల విద్యార్థులు


**కోదాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**



కోదాడ లో ని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి నులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సిఎం కప్ కు కరాటే విభాగం లో ఎంపిక అయినట్టు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఎంపిక పోటీలలో తమ కళాశాల విద్యార్థులు జనవరిలో జరగనున్న రాష్ట్రస్థాయి ఛాంపియన్ పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు ఎంపికయిన విద్యార్థినులకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, వివిధ విభాగాదిపతులు, కరాటే శిక్షకురాలు మాధవి అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**నడిగూడెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త.**



మండలంలోని వల్లపురం గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరించారు. మండలంలో ఇళ్ల సర్వే కొనసాగుతుంది. ఈ నెలాఖరు వరకు సర్వేను పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సర్వే కొనసాగుతుంది. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, కార్యదర్శి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

**కోదాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**



నల్లగొండ లో ఈనెల28,29,30 తేదీ ల్లో జరిగే టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ సూర్యా పేట జిల్లా అధ్యక్షులు సోమయ్య,ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ లు అన్నారు. శుక్ర వారం పట్టణం లో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహా సభల గోడ పత్రిక ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. రాష్ట్ర మహా సభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహా సభల్లో విద్యారంగ సమస్యలపై చర్చలు నిర్వహించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షు లు పి శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యదర్శులు నాగేశ్వరావు, పాండు రంగా చారి, కొప్పుల జ్యోతి డిస్టిక్ ఆడిట్ కమిటీ సభ్యుడు టీపి జనార్ధన్ సీనియర్ నాయకులు ఆర్ ధన మూర్తి కేపి మంగా , డివిజన్ లోని అన్ని మండలాల బాధ్యులు పాల్గొన్నారు

# కళ్యాణ మండపానికి విరాళం

**నడిగూడెం, డిసెంబర్ 20, ప్రభాతవార్త.**

స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి శుక్రవారం విరాళం ప్రకటించారు. హైదరాబాద్ కు చెందిన గడల అంజయ్య 10,116 రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం, కార్యదర్శి వెంకన్న, వందనపు సూర్యప్రకాశరావు, శ్రీనివాస్, అప్పారావు, బోనగిరి ఉపేందర్, దయాకర్, వందనపు మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. అదేవిధంగా సూర్యాపేటకు చెందిన బండారు రాజా, వనజ దంపతులు 10,116 రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు. కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. డిసెంబర్ 20 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శుక్రవారం శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ నేతల విరాళాల సేకరణ

*డిండి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) వంద సంవత్సరాల వేడుకల సందర్భంగా డిసెంబర్ 30 తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే భారీ ప్రదర్శన అనంతరం ఎన్జీ కళాశాలలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ప్రజల నుండి శుక్రవారం డిండి మండల కేంద్రంలో సిపిఐ మండల నాయకత్వం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూము బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు కేశవులు, ఎలిమినేటి హుస్సేన్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రక్తదానం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని ఎన్జి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తఆన శిబిరాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించి రక్తదానం చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మండల నాయకులు యల్లారెడ్డిగూడెం మాజి సర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, ఔరవాణి మాజి ఉపసర్పంచ్ జక్కలి పరమేశ్, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, బొడిగె స్వామి గౌడ్, నకిరేకంటి సతీష్ గౌడ్, ముప్పిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి రోజు పారాయణాలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త*



ధనుర్మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రతి రోజు తెల్లవారుఝామున తిరుప్పావై పారాయణాలతో పాటు సాయంకాలం శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ పారాయణం నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ముమ్మరంగా సర్వశిక్ష ఉద్యోగుల సమ్మె

## క్రమబద్ధీకరణ చేయాలంటూ డిమాండ్...

### 11వ రోజుకు చేరిన దీక్షలు..

### వినూత్న రీతిలో నిరసన....



**కట్టంగూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త** విద్యాభివృద్ధి కోసం తాము ఏళ్ల తరబడి సేవ లందిస్తున్న శ్రమదోపిడీకి గురవు తున్నామని సర్వశిక్ష ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస వేతనాలు కూడా లేకుండా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీన సమ్మె బాట పట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 19,325 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నట్లు పలువురు ఉద్యోగులు వెల్లడించారు. కాంట్రాక్ట్ పద్ధతిలో నియామక మైనప్పటికీ మెరిట్, రోస్టర్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానంలోనే నియ మితులయ్యా మని ఉద్యోగులు పేర్కొంటున్నారు. దీంతో తాము ఉద్యోగ భద్రతకు అర్హత కలిగి ఉన్నామని, వెంటనే తమ ఉద్యోగాలను క్రమ బద్ధీకరించాలని కోరుతున్నారు. జిల్లా స్థాయిలో ఏపీవోలు, సిస్టమ్ అనలిస్టులు, టెక్నికల్ పర్సన్స్, ఆపరేటర్స్, డీఎల్ఎంటీ, మెసెంజర్స్, మండల స్థాయిలో ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, ఐఈఆర్పీఎస్, మెసెంజర్స్, సీజీవీలు, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో క్లస్టర్ రీసోర్స్ పర్సన్స్, కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో స్పెషల్ ఆఫీసర్లు (పీజీ హెచ్‌ఎం హోదా), కాంట్రాక్ట్ రిసోర్స్ టీచర్స్ (స్కూల్ అసిస్టెంట్ హోదా), పీఈటీలు, ఏఎన్ఎంలు, అకౌంటెంట్స్, క్రాఫ్ట్ అండ్ కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్స్, కుక్స్, వాచ్‌ఉమెన్స్, స్వీపర్లు, స్కావెంజర్లు, పాఠశాల స్థాయిలో పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్స్(ఆర్ట్, పీఈటీ, వర్క్ ఎడ్యుకేషన్), భవిత కేంద్రాల్లో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ టీచర్లుగా పనిచేస్తున్నారు.

### రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని

కాగా వీరు రెగ్యులర్ ఉద్యోగులతో సమానం గా పనిచేస్తున్నప్పటికీ వీరికి కేవలం రెగ్యులర్ ఉద్యోగుల వేతనాల్లో నాలుగోవంతు జీతం మాత్రమే ఇస్తున్నారు. మెసెంజర్లకు రూ.11వేలు, సీఆర్పీలకు రూ.19,350 (ఏపీలో మాత్రం రూ.26వేలు), పీజీ హెచ్‌ఎం స్థాయిలో ఉన్న స్పెషల్ ఆఫీసర్లకు రూ.32 వేలు వేతనంగా ఇస్తున్నారు. టీఏ, డీఏలు ఇవ్వడంలేదు. పైగా ఏడాదిలో 10 నెలలు మాత్రమే వేతనాలు అందు తున్నాయి. సర్వ శిక్షలో ఇప్పటివరకు 119 మంది మరణిస్తే కనీసం బెనిఫిట్స్ ఇవ్వలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కనీస వేతనాలు కరువు..

### ఐతగోని సైదులు గౌడ్



సుప్రీంకోర్టు తీర్పు మేరకు తమకు ఇవ్వాల్సి న కనీస వేతనాలు సైతం అమలు చేయడంలేదని సర్వశిక్ష వ్యాయామ ఉపాధ్యాయుడు ఐతగోని సైదులు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి : కానుగు విజయ



తమను రెగ్యులరైజ్ చేయాలని, రూ.10 లక్షల బీమా, రూ.5 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని సర్వ శిక్ష ఉద్యోగిని కానుగు విజయ విజ్ఞప్తి చేశారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 ప్రసూతి సెలవులు, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం, 61 ఏళ్లు నిండిన ఉద్యోగులకు రూ. 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తమ సమ్మెను కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు.

# కేటీఆర్ ను అరెస్ట్ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుంది

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 20:** తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో మంచి బ్రాండ్ ఇమేజ్ తీసుకు వచ్చేందుకు కృషిచేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు , మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి నోచుకోని తెలంగాణ రాష్ట్రాన్ని గత 10 ఏండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని, అభివృద్ధిలో మాజీ మంత్రి కేటీఆర్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసినందుకా కేటీఆర్ ను అరెస్టు చేస్తుంది, ఏ తప్పు చేశారని ఏసీబీ విచారణ చేస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు అంతర్జాతీయ ఫార్ములా ఈ రేసింగ్ ను హైదరాబాద్ నగరంలో నిర్వహించారని, ఫార్ములా ఈ రేసింగ్ తో తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేస్ ద్వారా రాష్ట్రానికి రూ. 700 కోట్ల పైచీలుకు ఆదాయం వచ్చిందని అన్నారు. కక్షపూరిత ధోరణిలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ రేసింగ్, రింగ్ రోడ్డు వంకతో కెసిఆర్, కేటీఆర్ కుటుంబాలను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయాలపై అసెంబ్లీలో చర్చ చేయమని స్పీకర్ ను అడిగితే, అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బయటకు వచ్చే లోపే కేసు బుక్ అయినట్టు కాంగ్రెస్ నాయకులు మీడియాకు లీకులు ఇచ్చి అరెస్టు చేస్తున్నామని పుకార్లు సృష్టించారని తెలిపారు. ఇదే ధోరణి అవలంబిస్తే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కెసిఆర్, కేటీఆర్ కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేస్ పై సభలో చర్చ ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రతిష్టను రేవంత్ రెడ్డి దెబ్బతీశారని విమర్శించారు. హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ రెడ్డి ఈ జిమ్మిక్కులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. 6 గ్యారంటీల గారడీ నుంచి తప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజల తరఫున పోరాడే కేటీఆర్ ఇబ్బంది పెట్టడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఖబర్దార్ కేటీఆర్ జోలికి వస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రోహిత్ రెడ్డి, ఉమేందర్ కుమార్, తులసి రామ్, ఖాదర్ బాబా, గోవర్ధన్, వెంకట్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు,

# నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా జరుపుతున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల సర్వేలో అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇండ్లు,ఇళ్లస్థలాలు దక్కేల చూడాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్,ప్రజా కళాకారుడు బాదే నరసయ్య లు కోరుతూ హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, హుజూర్ నగర్ మున్సి పాలిటీ పరిధిలో ఇటీవల కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాల పేర్లు కూడా ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్ లో పొందుపరిచారనీ, అటువంటి కుటుంబాల వారికి ఇండ్లు మంజూరు చేయకుండా అర్హులకే అందజేయా లన్నారు. అంతేకాకుండా ,ఇండ్ల మంజూరు లో రాజకీయ జోక్యం ఉండకూడ దనీ పేర్కొన్నారు. గతంలో ఇండ్లు పొందిన వారికి,గతంలో సొంతంగా ఇండ్ల నిర్మాణం మొదలుపెట్టి పూర్తి చేసిన ఇండ్లకు,వివిధ స్థాయిలలో కట్టిన ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చోటు అవకాశం లేకుండా చేయా లన్నారు. దివ్యాంగులు, వితంతువులు,అనాధలు మరియు ఒంటరి మహిళలలో అర్హులై ననిరుపేదలకు ఈ పథకంలో ప్రాధాన్యం ఇవ్వా లన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంక్షేమ సంఘం హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి పందిరి ఎల్లారెడ్డి మరియు ప్రపంచ మానవ హక్కుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దార మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని నెరవేర్చాలి

...సిపిఎం

*చండూరు/గట్టుప్పల,డిసెంబర్20,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, ఇప్పుడు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అవుతుందని విమర్శించారు. రైతులకు పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ, రైతు భరోసా నిధులను విడుదల చేయాలని, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం రుణమాఫీతో పాటు రైతు భరోసా నిధులను రైతు ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తల పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైనపేదలందరికీ అందించే విదంగా చర్యలు తీసుకోవాలని, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులకు ఇండ్లు అందే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోను కోరారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో సైతం నాయకులు ఒకరిమీద ఒకరు విమర్శలు చేసుకుంటూ సమయం వృధా చేయడం తప్ప రైతులకు అందాల్సిన సహాయంపై దృష్టి పెట్టడంలేదని విమర్శించారు. రేషన్ కార్డు లేనివారికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చేవిదంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైనవారందరికీ పథకాలు వర్తించే విదంగా అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు మేలు చేయాలని కోరారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అందాల్సిన ప్రతి సాయం కోసం ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చి ప్రజా పోరా టాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చారించారు. ఈ కార్య క్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిని శ్రీనివాస్, వల్గూరు శ్రీశైలం, పరసగోని యాదయ్య, కక్కునూరి నగేష్, పెదగాని నరసింహ, రావుల నరసింహ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కట్ట లింగస్వామి, పరసగోని రాములు, నరసింహ, రాములు, ముసుకు బుచ్చిరెడ్డి, కర్నాటి యాదయ్య, దుబ్బాక శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


...జెర్రిపోతుల ధనుంజయ



**చండూరు,డిసెంబర్20,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంల నాయబ్ తహసీల్దార్ నిర్మలాదేవికి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం చండూరు మండల కమిటీ, తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రుణమాఫీ ,రైతు భరోసా పూర్తిగా రైతు ఖాతాలో జమ చేయాలని ,పెండింగ్‌లో ఉన్న రుణమాఫీ, రైతు భరోసా సమస్యలను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రుణమాఫీ డబ్బులు రైతుఖాతాలో జమ చేయకపోవడం వల్ల బ్యాంకర్లు తిరిగి పంట రుణాలు ఇవ్వడంలో రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రుణమాఫీ కానటువంటి రైతులందరికీ రుణమాఫీ చేయాలని, పంట రుణం తిరిగి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఈరటి వెంకటయ్య, కొత్తపల్లి నరసింహ, బొమ్మరగొని యాదయ్య, సిఐటియు హమాలి వర్కర్స్ యునియన్ నాయకులు భిక్షం, కుమార్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


*మర్రిగూడ,డిసెంబర్20,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా, రుణమాపీ రైతు ఖాతాల్లో జమ చేయాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు తెలంగాణ రైతు సంఘం మర్రిగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వికలాంగుల, వృద్ధాప్య, వితంతు, చేనేత ,గీత కార్మికుల పెన్షన్లు ఇవ్వాలని అన్నారు. గ్రామాల్లో ఉన్నటువంటి నిరుపేదలకు భూ పంపిణి కార్యక్రమం కూడా చేయాలని, గ్రామాల్లో ప్రభుత్వ భూమి, బంజర భూమి చాలా ఉన్నాయని, వాటిని భూమిలేని నిరుపేదలను గుర్తించి పంపిణి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా పాలనలో భాగంగా చేస్తున్న ఇంటింటి సర్వేలో పేదలను గుర్తించి భూమిలేని పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కొట్టం యాదయ్య, నీలకంఠం రాములు, దామెర లక్ష్మి, రామలింగాచారి, యాదయ్య, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణస్వామికి ఘన నివాళులు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



ముదిరాజ్ మహాసభ వ్యవస్థాక అధ్యక్షుడు స్వాతంత్ర్య సమరయోధుడు ప్రముఖ రచయిత జర్నలిస్టు, హైద్రాబాదు మాజి మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ వర్థంతిని మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో చెర్వుగట్టు దేవస్థాన చైర్మన్ నల్ల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్‌ల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌ను పరామర్శించిన నాయకులు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త*



పట్టణ కేంద్రానికి చెందిన శ్రీనివాస్ ఇటీవలి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసు కుంటున్నారు. జిలా గ్రంధాలయ సంస్థ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజి ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, మాజి సర్పంచ్ అచ్చాలు , పుల్లెంల లింగయ్య తదితరులు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.




## సిపిఐ శత వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలి

...నెల్లికంటి సత్యం



**మర్రిగూడ,డిసెంబర్20,ప్రభాతవార్త:** ఈ నెల 30న నల్లగొండలో జరుగనున్న సిపిఐ 100వ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రం సిపిఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక రైతు సామాజిక ఉద్యమాలకు నాందీపలికి అసమాన త్యాగాలతో సాగుతున్న సిపిఐ 100 వసంతాల శత వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి భిక్షంరెడ్డి, బూడిద సురేష్, బుర్ర శేఖర్, నిరంజన్, రఘుమయ్య, గిరి కొమరయ్య, యాదయ్య, మహేందర్, అంజయ్య, పొట్ల గిరి, నరసింహ, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

*చింతపల్లి,డిసెంబర్20,ప్రభాతవార్త:*



కురుమేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ 6వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను కుర్మేడు ప్రధానోపాధ్యాయులు కె. అనంతరెడ్డి, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ డిసెంబర్ 28,29,30 తేదీలలో నల్లగొండలోని లక్ష్మి గార్డెన్స్‌లో జరుగనున్న టిఎస్ యుటిఎఫ్ 6వ రాష్ట్ర మహాసభలకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటిరెడ్డి ,గుత్తా సుఖేందర్‌రెడ్డిలు ప్రధాన వక్తలుగా ప్రొఫెసర్ నాగేశ్వరరావు, డాక్టర్ కె. శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి ముసుకు ఆనంద్‌బాబు, ఉపాధ్యక్షురాలు మెట్టు స్వర్ణకుమారి, ఉపాద్యాయులు వేణు, చంద్రయ్య, మంజుల, మంజుశ్రీ, పద్మ, ఫర్జానా, శ్రీలత, సుజాత, జయలక్ష్మి, సునీత, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భూమి అక్రమార్కులపై చర్య తీసుకోవాలి

....ఎంపిడివోకు వినతి



**మర్రిగూడ,డిసెంబర్20,ప్రభాతవార్త:** రాజపేట తండా గ్రామపంచాయతీ పరిధిలో 2007వ సంవత్సరంలో వెంచర్ చేసిన 280 సర్వే నెంబర్‌లో గల 5ఎకరాల 10 గుంటల భూమి నుండి గ్రామపంచాయతీకి ఇచ్చిన ఈ 880 గజాల భూమిని ఇటీవల అక్రమార్కులు కాజేశారని తక్షణమే చర్య తీసుకోవాలని రాజంపేట తండాకు చెందిన గ్రామస్తులు శుక్ర వారం మర్రిగూడ ఎంపిడివో, ఎంపిఓకు ఫిర్యాదు చేశారు.

## యోగా ద్వారా అనేక రోగాలు దూరం : కంది బజరంగ్ ప్రసాద్

చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త



ప్రతిరోజు యోగాసనాలు వేయడం ద్వారా అనేక రోగాలు దూరం అవుతాయని సీనియర్ యోగా శిక్షకుడు కంది బజరంగ్ ప్రసాద్ అన్నారు. చిట్యాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం ఆయుష్ డిపార్ట్మెంట్ హోమియో డిస్పెన్సరి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శిక్షణ తరగతులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా సాధన చేయటం ద్వారా ఆనందకరమైన జీవనాన్ని గడప వచ్చు నన్నారు. యోగా శిక్షణ ద్వారా విద్యార్థులలో జ్ఞాపకశక్తి మెరుగవు తుందని ఆయన అన్నారు. ఆనంతరం ఆయన యోగ శిక్షకురాలు వైష్ణవి తో కలిసి పలు రకాల యోగసానాలను ప్రదర్శించి విద్యార్థులకు అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులు అంబటి సత్తయ్య. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డికి ఘన నివాళులు

చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు ప్రతీక్ రెడ్డి పదమూడవ వర్ధంతి కార్యక్రమాన్ని చిట్యాలలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రతీక్ రెడ్డి ఫ్లెక్సికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పందిరి శ్రీనువాసులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పీటీసీ శేపూరి యాదయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, పందిరి రమేష్, బెల్లి సత్తయ్య, బట్టు



అయిలేష్, రెముడాల లింగస్వామి, కట్టంగూరి మల్లేష్, మేడిశెట్టి ఉమాశంకర్, పోకల అశోక్, జిట్ట చంద్రకాంత్, దామనూరి సైదులు. చోల్లోటి శ్రీకాంత్, పాల్గొన్నారు.

## చిట్యాలలో ముందస్తు అరెస్టులు

చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో హైద్రాబాద్ కార్యక్రమానికి వెళ్ళకుండా ఉండేందుకుగాను సీఐటీయూ, సీపీఎం, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులను, ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులను శుక్రవారం చిట్యాలలో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఆనంతరం వారిని వ్యక్తిగత పూచికత్తుపై సాయంత్రం విడుదల చేశారు. పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసిన వారిలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్ యూనియన్ అధ్యక్షుడు కుక్కల ముత్యాలు, సీపీఐ పట్టణ అధ్యక్షుడు ఎస్.షరీఫ్, సీపీఐ నాయకులు గుండాల సత్తయ్య, బోల్గారి లింగయ్య, కడకంచి రామలింగయ్య, జిల్లా సత్యం. ఆటో డ్రైవర్స్ బారాల వెంకన్న, హరి, మహేష్, ఎల్లయ్య, మహేష్ పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలి

చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త

అప్పు పొందిన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సింహా,సి,పిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహశీల్దార్ విజయ కు వినతి పత్రం అందజేశారు. రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా కల్పించి, రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మాజీ జడ్పీ టీ సీ మెంబర్ పామును గుళ్ళ అచ్చాలు,



నకిరేకంటి రాములు, లడే రాములు, నాతి వెంకట్రామయ్య, అరూరి శంభయ్య, గునగంటి కృష్ణయ్య, బూరుగు శ్రీను, ఊడుగు సత్తయ్య , లింగయ్య తదితరులు ఉన్నారు.

## కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామనగుళ్ళ అచ్చాలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన సంఘం మండల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గీత కార్మికుల పెండింగ్ పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి ఆరులైన వాళ్లందరికి పెన్షన్లు ఎక్స్రేషియాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. మామిడి హనుమంతు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుణగంటి కృష్ణ, గుణగంటి బిక్షం, నకరికంటి రాములు, నాతి వెంకట్రామయ్య, గుండాల యాదయ్య, ఊడుగు సత్తయ్య, మాదగోని దేవయ్య, కొంపల్లి వెంకన్న, గునుగుంట్ల నాగయ్య బూరుగు శ్రీను, పాలెం సత్తయ్య , నాతి ముత్తిలింగం తదితరులు ఉన్నారు

## అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలి

చిట్యాల, డిసెంబర్ 20, ప్రభాతవార్త

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమాన పరిచేలా పార్లమెంటు సమావేశాలలో మాట్లాడిన హోం మంత్రి అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు డిమాండ్ చేశారు. చిట్యాలలో శుక్రవారం వారు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడటం సరికాదన్నారు. అంబేద్కర్ పై అనుచితంగా మాట్లాడిన అమిత్ షా వెంటనే క్షమాపనులు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకులు పోకల అశోక్, బేల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, దామనూరి సైదులు, చోల్లోటి శ్రీకాంత్, జిట్ట స్వామి, దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.






## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



**చిట్యాల రూరల్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. విధులు, ఆరోగ్య కార్య క్రమాల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య ఉపకేంద్రంను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని మందులు, పలు రికార్డులు, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్, లేబర్ రూం, వార్డులను, మందుల నిల్వ గదిని, రక్తనమూనా కేంద్రాన్ని పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప డీఎంహెచ్వో డాక్టర్ వేణుగోపాల్, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ్మా, హెల్త్ సూపర్వైజర్ లక్ష్మీ, ఫార్మసిస్ట్ హేమ, వరలక్ష్మి, విజయలక్ష్మీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే రాజీనామా చేయాలి

నార్కట్పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



రాజ్యసభలో కేంద్ర మంత్రి అమిత్ సా భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా॥బి.ఆర్. అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణలు చేప్పాలని, ఆన పదవికి రాజీనామా చేయాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం విద్యార్థి నేత వాడపల్లి నవీన్ డిమాండ్ చేశారు.మన సంస్కృతిని దిగజార్చి రాజ్యాంగం గురించి మాట్లాడి నైతిక అర్హత లేదని రాజ్యాంగం ద్వారా వచ్చిన పదవులకు అమిత్ షా అనర్హులని, అంబేద్కర్ రాజ్యాంగం జోలికి వస్తే దళిత బహుజనులంతా ఈ దేశం నుండి బహిష్కరిస్తామని హెచ్చరించారు.

## లక్ష్మయ్య మృతి పట్ల సంతాపం

నార్కట్పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

సిపిఐ పార్టీ పల్లెపహాడ్ గ్రామ శాఖ కార్యదర్శి దార లక్ష్మయ్య శుక్రవారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.లక్ష్మయ్య మరన వార్త తెలుసుకున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి , సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంలు దార లక్ష్మయ్య మృతదేహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.చిన్న వయసునుండే పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా ఎదిగి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న తరుణంలో లక్ష్మయ్య మృతి పార్టీకి తరని లోటని వారు పేర్కొన్నారు.నివాళులు అర్పించిన వారిలో సిపిఐ జిలా సహాయ కార్యదర్శి లోడంగ ఇశ్రవణ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, చిట్యాల మండల కార్యదర్శి ఎండి.అక్బర్, సనియర్ నాయకులు వెంపటి శ్రీనివాస్, సంగిశెట్టి శ్రీనివాస్, పలుసని అనంతరెడ్డి, వెంకటయ్య, దుబ్బ నరసింహా, తొడుసు సైదులు, ఆలకుంట్ల నరసింహా, తీగల పిచ్చిరెడ్డి, తగల మల్లారెడ్డి, వనం అమర్, వనం శ్రీనివాస్, యోగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి






..జిల్లా యస్.పి శరత్ చంద్ర ప వార్

ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి..

అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,

పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి

జిల్లా ప్రజలకు క్రిస్మస్, సంక్రాంతి శుభాకాంక్షలు జిల్లా ఎస్పి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 20** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించ డానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయ మూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచిం చారు. దీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయా లన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందు బాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించ కుండా చర్యలు తీసు కోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వ హించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసు కోవడం జరుగుతుందని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చ రించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు,సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

## నల్లగొండ




## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఇందిరా ఫెలో కోర్ర గౌతమి



**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 20:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి పేర్కొన్నారు. శుక్రవారం దేవరకొండలో ఇందిరా ఫెలోస్ ఆధ్వర్యంలో బూత్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించి ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మహిళలను చైతన్య వంతులను చేయడం కోసం అనేక కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. మహిళలందరూ ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈసమావేశంలో బూత్ క్యాంప్ సభ్యులు ఏకుల అనిత, మంజుల, నజ్మా బేగం, సరితా, పార్వతి తదితరులు పాల్గొన్నారు,

## ఆటో డ్రైవర్లు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్ట్

దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 20:



అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని శుక్రవారం ఆటో డ్రైవర్ల చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు జాని బాబా, నాయకులు తూటుపల్లి నగేష్, సుదర్శన్, అఖిల్, గౌస్ బాబా, గోపి, శ్రీను ఉన్నారు,

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం పదకొండవ రోజు నిరవధిక సమ్మె





నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 20

నల్గొండ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము ముందు తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ పదకొండవ రోజు నిరవధిక సమ్మె ఉదృతంగా కొనసాగుతుంది. విద్యా శాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది నల్గొండ జిల్లాలో దాదాపుగా 1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు. సరైన వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. ఈ రోజు బోనాలతో ర్యాలీ తీసి పోతరాజుల ఆట ఆడి నిరసన తెలిపారు. అదే విధంగా రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చి సమ స్యలు పరిష్కరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన వినాలని, రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి మోనంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మాకు న్యాయం చేయాలని లేని యెడల సమ్మె ఉధృతం చేస్తామని తెలిపారు. గత సంవత్సరం వీరు చేసిన నిరసన కార్యక్రమాలకు 13.09.2023న హన్మకొండ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని ఆ లోపు తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు 20 సంవత్స రాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని, మా విలువైన జీవిత కాలం మొత్తం ప్రభుత్వాలు దోచుకున్నాయని, పెరిగిన నిత్యావసర ధరల వలన బ్రతకలేక చస్తున్నామని ఆవేదన, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని వేడుకుంటున్నారుజిల్లాలో ఉన్న 1111 ఉద్యోగులు ఈ కార్యక్రమానికి ప్రతిరోజు హాజరవుతూ ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు మా నిరవధిక దీక్షను ఇలాగే కొనసాగిస్తామని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ మరియు బొమ్మగాని రాజులు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాణాలు రాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్ రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ గౌరవ సలహాదారులు ఎమ్. నీలాంబరి పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సమ్మెకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్ర శేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి కోశాధికారి పుష్పలత , సాయిల్ , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య పాల్గొన్నారు


## శ్రీనివాస్‌ను పరామర్శించిన నాయకులు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త** ఇటీవలి రోడ్డు ప్రమాదంలో గాయపడి కొద్ది రోజులుగా హైద్రాబాదులో చికిత్స పొందుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన మునుకుంట్ల శ్రీనివాస్ ను మాజిజడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పరామర్శించారు.ఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. పరా మర్శించిన వారిలో మేడ బోయిన రాంబాబు, దూదిమెట్ల వెంకన్న, జాని తదితరులు ఉన్నారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఏపిజివిబి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు ఇక నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా పరిగణించ బడుతుందని ఆ బ్యాంకు నార్కట్‌లప్లి శాఖ మేనేజర్ రవికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం బ్యాంకు క్యార్యా లంలో ఏర్పాటు చేసినవ ఇలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంకులను అనుసంధానం చేస్తూ ప్రతి రాష్ట్రానికి ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంకు ఉండేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ మార్పులో బాగంగా తెలంగాణలో 493 బ్రాంచీలు, 9 రీజనల్ ఆఫీసులు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని వెల్లడించారు.మార్పులను పురస్కరించుకుని ఈ నెల 28 నుండి 31వ తేదీ వరకు బ్యాంకు సేవలు నిలిచిపోతాయని ఆయన తెలిపారు.ఈ విషయాన్ని ఖాతాదారులు గమనించి బ్యాంకు అధికారులకు సహకరించాలని కోరారు.నెట్ బ్యాంకింగ్, ఫోన్‌పే, గూగుల్ పే, మొబైల్ బ్యాంకింగ్, ఏటిఎం లాంటి సేవలకు అంతరాయం ఏర్పడనున్న నేపథ్యంలో ఈ నెల 27లోపు అత్యవసరమైన బ్యాంకింగ్ ఆర్థికలావాదేవీలను నిర్వహించుకోవానలి అన్నారు.జనవరి ఒకటి నుండి మెరుగైన సేవలను ఖాతాదారులకు అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ దిలీప్ కుమార్, అకౌంటెంట్ షౌకత్, క్యాషియర్ నాగేశ్వర్ రావు, జ్యోత్స్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తం ,కుంభం,చిత్రపటాలకు పాలాభిషేకం

*వలిగొండ డిసెంబర్ 20 (ప్రభాతవార్త):*

మండల రైతాంగానికి సాగునీరు అందించే బునాదిగాని కాలువ మరమ్మత్తుల కోసం స్థానిక శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి లు 226.65 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల .కిష్టయ్య, మార్కెట్ చైర్మన్ భీమా నాయక్,డిసిసి వైస్ ప్రెసిడెంట్ వాకిటి. అనంతరెడ్డి, బత్తిని.సహదేవ్, పలుసం. సతీష్, ఎమ్మె మల్లేశం, నవీన్ ,రాచమల్ల తిరుపతి,కుందారయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

*బీబీనగర్ డిసెంబర్ 20, (ప్రభాతవార్త):*

నియోజకవర్గంలోని సాగునీటి కాలువలకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ పేదల పార్టీ అని కొనియాడారు. సాగునీటి కాలువల పనుల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎదురు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సుర కంటి సత్తిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, సోమ గోపాల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు బద్దం వాసుదేవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమశివకుమార్, కాసుల వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సామల వేణు, పంజాల శ్రీనివాస్ గౌడ్, రాములు నాయక్, ఎండి జానీ, శ్రీధర్, శ్రీకాంత్, ప్రదీప్, సందీప్ తదితరులు ఉన్నారు.



## నిధుల మంజూరు పట్ల హర్షం

### ఎమ్మెల్యే కుంభం చిత్రపటానికి క్షీరభిషేకం

*భువనగిరి రూరల్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త):*

బునాది గాని కాలువకు 266 కోట్లు, పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువలకు 210 కోట్లు మంజూరు చేసిన గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని హర్షిస్తూ నిధులు మంజూరు కి కృషి చేసిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి ,నిధుల విడుదలకు తీవ్రంగా కృషి చేసి సాధించిన భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి శుక్రవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కలగా మిగిలిన పునాది గాని, పిలాయిపల్లి ధర్మారెడ్డి కాల్వల నిర్మాణం పూర్తి చేయడం కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్న ఈ ప్రాంత రైతుల సమస్యలు తీర్చడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఈ ప్రాంత రైతులు, ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవెస్ చిస్తీ ,పిసిసి ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్, ఎండి మజార్, కౌన్సిలర్స్ ఈరపాక నరసింహ, వెంకన్న నాయక్, పడిగల రేణుక ప్రదీప్ , కైరంకొండ వెంకటేష్, ఎండి సలావుద్దీన్, ఎండి అబెద్ అలి,రమేష్, కాల్వ స్వాతి, ఎండి లయక్ అహ్మద్ తాడూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చెయ్యాలి

### దాసరి పాండు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త):*

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. భువనగిరి పట్టణం లోని రైతు బజార్ వద్ద శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని కులాల, వర్గాల అభివృద్ధికి,దేశ ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతో శ్రమించి భారత రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ అంబేద్కర్ ని పార్లమెంట్ లో అంబేద్కర్ అంటే ఏమి వస్తది అంటూ అవమాన పర్చడం బిజెపి కుట్ర అని అన్నారు. అంబేద్కర్ ని అవమాన పర్చడం అంటే దేశం లో ఉన్న ప్రజాతంత్రవాదులను అవమానపర్చడమేనని,ప్రధానమంత్రి వెంటనే అమిత్ షా ను బర్తరఫ్ చెయ్యాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ. నాయకులు అరుణ్, రవి, నరేందర్,ఎల్లష్,పాయిం,బాలమని,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

*వలిగొండ డిసెంబర్ 20 (ప్రభాతవార్త :*

వలిగొండ పట్టణానికి చెందిన గొలుసుల. కొమరయ్య, మల్లెపల్లికి చెందిన గోళ్ళ. నరసింహులు అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతిచెందగా శుక్రవారం స్థానిక భాస్కర మెడికల్ షాప్ యజమాని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు భాస్కర్ వారి కుటుంబాలను పరామర్శించి ఇరువురి కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసుల.వెంకన్న, పల్లెల. సుధాకర్, బండి. నరసింహ, గొలుసుల. నరసింహ, దుర్గ,సుధాకర్, నాగరాజు,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు



# భువనగిరి వార్త



## ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ

*భువనగిరి రూరల్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త):*

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 19వ సంవత్సర మండల పూజా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పల్లి వేట కార్యక్రమం పురస్కరించుకొని బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నరేంద్ర శర్మ, కృష్ణ కుమార్ శర్మ లు గణపతి హోమము, కలశ పూజ, స్వామివారికి నవాభిషేకాలు, దేవత ఆహ్వానము, బలిహరణం, కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని ఊరేగింపుగా బయలుదేరి యాదాద్రి రైస్ ఇండస్ట్రీస్ వద్ద ఏర్పాటు చేసిన పుంగావనము లో పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం ఆలయంలో స్వామివారికి పవళింపు సేవా కార్యక్రమాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మన్ అయితే రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు సేనాధిపతిగా ఉపేందర్ గురుస్వామి, మాజీ చైర్మన్లు మంచాల ప్రభాకర్, బెల్ల వెంకటేష్, ముఖ్య సలహాదారు పసుపు నూరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి దిండి సత్యం గురు స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల్ల రాములు గురుస్వామి, తన్నీరు శ్రీను స్వామి, ఆలే నరేష్ స్వామి, అయిత శ్రీను, చింత రవి, చంద మహేందర్, చామ నాగేందర్, మంచుకొండ వినోద్, రావుల శ్రీధర్, పోకల సోమన్న, సుగ్గుల చంద్రశేఖర్, ఇరుకుల శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ఘనంగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి

### ప్రభుత్వ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం

*భువనగిరి రూరల్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త):*

భువనగిరి పట్టణ ప్రభుత్వ బీచ్ మొహల్లా ఉన్నత పాఠశాల లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ వచ్చల హేమలత జగన్మోహన్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, జువ్వాడి శ్రీధర్, దాకరి ప్రకాష్, గ్యాస్ చిన్న, చుక్క స్వామి, కాల్వ నాగరాజు, కాల్వ స్వాతి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ఏదుమేకల మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడి భాస్కర్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని.. సబ్ కలెక్టర్‌కు వినతి

మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త

ప్రజలకు అధికారులకు మధ్య వారిధిగా పనిచేస్తున్నవర్కింగ్ జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని, స్వార్థంతో కొందరికే లబ్ధిచేకూరేలా కొందరు చేస్తున్నవ్యవహారంపై గతంలో ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై పూర్తి విచారణ చేపట్టాలని మిర్యాలగూడసబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు జర్నలిస్టులు కొందరు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగావారు సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు జరుపుతూరు అంటూ గతంలోఫీల్డ్‌లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరినీ కూడేసిన కొందరు అ తర్వాత తమకు నచ్చిన వారిని లిస్టుగా తయారు చేసి అధికారులను, ఎమ్మెల్యేను మభ్యపెడుతూ నిజమైన అర్హులకు అన్యాయం జరిగేలా చూస్తున్నారన్నారు. దీనిపై విచారణ జరిపిఅందరికీ న్యాయం చేయాలని, గతంలో ఒక పర్యాయం జర్నలిస్టు కోటాలో లబ్ధిపొందిన వారే



తిరిగి మరోసారి లబ్ధిపొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై సమాచార హక్కు చట్టం ద్వారా తాము సేకరించిన లిస్టును సబ్‌కలెక్టర్‌కు అందజేశారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, న్యాయం జరగకపోతే లోకాయుక్తను ఆశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అలుగుబెల్లి వెంకట్, కె.రాంప్రసాద్, కడమంచి నరసింహ, దైద రవి, వరాల సురేష్, భరత్ తదితరులున్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేత

## రైతు సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి

:మాడుగులపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

:తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం.రైతాంగానికి రైతు భరోసా మరియు 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం మాడుగులపల్లి తహసిల్దార్ కార్యాలయం లో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి కాలేదని రైతాంగానికి అందరికీ వెంటనే రుణమాఫీ చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు వ్యవసాయ పెట్టుబడులకు అవసరమైన డబ్బులు లేక ప్రైవేటు అప్పులు తెచ్చి ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. వానకాలం, యాసంగి రెండు పంటలకు ఇవ్వాల్సిన ఎకరాకు 15000



రూపాయలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతు భరోసా నేటికీ అందజేయలేదని అన్నారు. గత ప్రభుత్వం రైతాంగం పట్ల వ్యవహరించడం వలన వారు ఇంటి బాట పెట్టారని వారి కన్నా మెరుగ్గా రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చి సంవత్సరం పూర్తయి విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం తప్ప రైతాంగానికి ఒరిగింది ఏమి లేదని అన్నారు. ఇలాగే కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే వీరికి పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నగిరె క్రిష్ణయ్య,నాగయ్య, భూపతి రెడ్డి, సీతారాం రెడ్డి,కట్ట సతీష్ రెడ్డి,కట్ట సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు

.త్రిపురారం. ప్రభాతవార్త:

మండలంలోని నాలుగు నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అందుకు అవసరమైన ప్రక్రియను అధికారులు పూర్తిచేసేందుకు కసరత్తు చేస్తున్నారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలకులను ఆదనంగా ఘంటా రావు క్యాంపు, నర్ల కంటి గూడెం, చౌళ్ళ తండా, త్రిపురారం దుబ్బ లను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి ద్వారా ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. 2018 వరకు మండలంలో 24గ్రామ పంచాయతీలు ఉండగా, మండలాల పునర్వ్యవస్థీకరణలో గజలాపురం, పూసలపాడు, అభంగాపురం గ్రామాలు మాడ్గు ల పల్లి మండలంలో కలవగా గత ప్రభుత్వం 500 జనాభా కలిగిన గూడే లను, తండాలను నూతన గ్రామ పంచాయతీలు గా ఏర్పాటు చేయాలని లక్ష్యంతో లచ్య తండా, కుంకుడు చెట్టు తండా, రాజేంద్రనగర్, లోక్యా తండా, రూప్లా తండా, వస్రా o తండా, బడాయి గడ్డ, అల్వాలపాడు,



కావు వారి గూడెం, సత్యం పాడ్ తండా, కామారెడ్డి గూడెం గ్రామపంచాయతీలను నూ తనంగా ఏర్పాటు చేసి రాజేంద్రనగర్, అల్వాల్ పాడు, వస్రాం తండా తదితర గ్రామాలలో నూతన పం చాయతీ భవనాలను నిర్మించారు. నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలి పితే పంచాయతీల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

# ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే.

త్రిపురారం.ప్రభాతవార్త:

ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలనే లక్ష్యంతో చేపట్టిన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే ముమ్మరంగా జరుగుతున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో ఈనెల 12 నుండి చేపట్టిన ఇందిర మ్మ ఇండ్ల ఇంటింటి సర్వేలో 12,299 దరఖాస్తులను ఆయా గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ ఇండ్ల కొరకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ నిర్దిష్ట సమయంలో పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఇప్పటివరకు 4,5 91(32 ) ఇండ్ల సర్వేను పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. సర్వే సమయంలోగ్రామాలలో ప్రస్తుత వ్యవసాయ పనుల దృష్ట్యా దరఖాస్తుదారులు ఇండ్ల వద్ద అందుబాటులో లేకపోవడంతో పాటు సాంకేతిక కారణాలతో సర్వే ఆలస్యం అవుతుందన్నారు. అయినప్పటికీ నిర్దేశి త సమయంలో సర్వే పూర్తిచేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు



# అమిత్ షా, క్షమాపణలు చెప్పాలి

మాడుగులపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి పార్లమెంట్ లో, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును ప్రశ్నిస్తూ, అమిత్ షాను వెంటనే భర్త్ రఫ్ చేయాలని, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ జెడ్ పి టీ సి పుల్లెం ల సైదులు డిమాండ్ చేశారు.భారత రాజ్యా ంగాన్ని మోడీ ప్రభుత్వం మారుస్తానని పదే, పదే మాట ్లాడం.అమిత్ షా పార్లమెంట్ లో,అంబేద్కర్ గురించి తక్కువ చేసి, అవమాన పరిచే విధంగా మాట్లాడారని



,భారత రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడి, రాజ్యాంగా పదవులు అనుభవిస్తూ రాజ్యాధికారాన్ని చేతుల్లో పెట్టుకొని, రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యొక్క వ్యక్తిత్వం ను, ఆయన దేశానికి, దళితులకు, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజా పక్షాన, దేశానికి చేసిన సేవలను, తక్కువ చేసే విదంగా, మాట్లాడటం బిజెపి ప్రభుత్వానికి, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కు,దళితుల పట్ల, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పట్ల, వారికున్నది ఏవిధమైన గౌరవమో ఇప్పుడు బయటపడిందని, అమిత్ షా, వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# నల్లమెట్ల బిక్షంయాదవ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త



కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంతో పాటు, రైతాంగ ఉద్యమ పోరాటం, బిసిల హక్కుల సాధన, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పోరాడిన నల్లమెట్ల బిక్షంయాదవ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు మాద్గుల శ్రీనివాస్, బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడులు అన్నారు. మిర్యాలగూడ మండలం పచ్చారుగడ్డ గ్రామంలో మృతి చెందిన బిక్షంయాదవ్ మృతదేహంపై పూలమాలల వేసి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లుతో కలిసి వారు మాట్లాడుతూ బిసి నేతగా స్థానికంగా అందరికి అందుబాటులో ఉంటూ రైతాంగ సమస్యలతోపాటు ఇరిగేషన్ ఎంప్లాయిస్, రైతు కూలీల, కౌలు రైతుల సమస్యలపై నిరంతరం పోరాడిన అయన మరణం అయా వర్గాలకు తీరనిలోటన్నారు. నమ్మిన సిద్ధాంతాలకొరకు ప్రజాసమస్యలే పరిష్కారంగా నిత్యం ప్రజల్లో ఉంటూ తన జీవితాన్ని వారి కోసం దార పోసిన అయన మరణం తీరనిదన్నారు. భౌతికంగా అయన మన మధ్యలేకున్నా అయన ఆశయ సాధన కొరకు అందరూ కృషి చేయడం అయనకు ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లా కనయ్య, మాజీ సర్పంచ్ మల్లయ్య, పసుపులేటి ఎ ంమయ్య, వలపట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బిక్షంయాదవ్ మృతి పట్ల డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, చిరుమర్రి కృష్ణయ్యలు సంతాపంవ్యక్తం చేశారు. యాదవ సంఘం అధ్వర్యంలో సంతాపం: నల్లమెట్ల బిక్షంయాదవ్ మృతి పట్ల మిర్యాలగూడ యాదవ సంఘం నాయకులు శుక్రవారం సంతాపం వ్యక్తం చేసి అయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, కట్టెబోయిన రామలింగయ్యయాదవ్, సర్నాల వెంకన్నయాదవ్,పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, గంగుల బిక్షంయాదవ్, ఎర్రయ్యయాదవ్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకన్నయాదవ్‌లున్నారు.

# భేషరత్తుగా అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

## -రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న

మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమైన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రహోంమంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న అన్నారు. గురువారం స్థానికంగా అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించిన అనంతరం అయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని అవమానించినట్లు మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగాన్ని మోడి మార్చే ఇందుకు జరుగుతున్న కుట్రలో భాగమేనన్నారు. దళితుల పట్ల, డాక్టర్ అంబేద్కర్ పట్ల వారికున్న దురుద్దేశం బయటపడిందన్నారు. అమిత్‌షా వెంటనే భేషరత్తుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో వల్లంపట్ల సుదాకర్, సుందరయ్య, ఎల్లయ్య, జంగయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మత్తుకు బానిసై భవిష్యత్తును అంధాకారం చేసుకోవద్దు

*తిరుమలగిరి డిసెంబర్ 20 (ప్రభాతవార్త).*
నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగం గా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్లో పోస్టర్ ఆవిష్కరణ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి ఐసిడిఎస్ సూపర్వైజర్ కందుకూరి మంగమ్మమాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దు అని అన్నారు, జీవితాలను వృత్తిపై ప్రభావితం చేసే మాదకద్రవ్య వ్యసనానికి గురికాకుండా విద్యార్థులను, యువకులను తల్లి దండ్రులు చూడాలని అన్నారు. గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును అంధ కారం చేసుకోవద్దని అన్నారు విద్యార్థులు యువకులు తమ తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేసుకోవడానికి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి ఉన్నత ఉద్యోగాలను సాధించి కుటుంబంతో పాటు విద్య నేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె కోరారు.



విద్యార్థులు యువకులు గ్రామాలలో ఉన్న నిరక్షరాసులైన వారికి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించి చైతన్యం చేయాలని కోరారు. మాదక ద్రవ్యాల వాటి నివారణ పై అవగాహన కల్పించారు. విద్యార్థుల చేత మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ కుమార్ అంగన్వాడి టీచర్లు వెంకటమ్మ దనమ్మ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## చెత్త సేకరణ వాహనాల సమస్యలతో ప్రజలు సతమతం

*తిరుమలగిరి డిసెంబర్ 20 (ప్రభాతవార్త).*
పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది తిరుమలగిరి మున్సిపాల్టీ పరిస్థితి.పాలక వర్గం: సిబ్బంది ఆదిపత్యం పోరులో పాలన గాడి తప్పింది. అభివృద్ధి దేవుడెరుగు... పారిశుద్యం, వీధి దీపాలు, నీటి సరఫరా వంటి కనీస వసతులు కూడా పట్టించుకోవడం లేదు. చెత్త సేకరణ వాహనాలకు డీజిల్ కు డబ్బులు లేక పోవడంతో వారం రోజులుగా ఈ వాహనాలు రాక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మున్సిపాల్టీలో అభివృద్ధి పనులు సక్రమంగా జరగాలంటే ప్రతి మూడు నెలలకు ఒకసారి పాలక వర్గం సమావేశం నిర్వహించి చేసిన పనులకు ప్రతిపాదనలు పంపి ఆమోదించాలి. కాని తేది: 01072024న జనరల్బాడి సమావేశం జరిగి అప్పటి నుండి సమావేశం జరుగడం లేదు. అధికారుల ఆధిపత్య పోరులో పాలన అస్తవ్యస్తంగా మారింది. ఈ నెల 10వ తేదీన ఇన్చార్జి కమిషనర్ 17 రోజులు లీవ్ పెట్టుకొని వెళ్లిపోయాడు. దీంతో మున్సిపల్ పరిస్థితి అగమ్యె పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపాలిని గాడిలో పెట్టాలని మున్సిపాలిటీ మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. ఇన్చార్జిలతో ఇక్కట్లు :తిరుమలగిరి మున్సిపాలి 2018 ఆగస్టు 2వ తేదీన ఏర్పడింది. ఇప్పటి వరకు మున్సిపాల్టికి పూర్తి స్థాయి కమిషనర్ లేడు. మున్సిపాల్టి ఏర్పడిన నాటి నుండి ఇన్చార్జి కమిషనర్ తప్ప రెగ్యులర్ నియామకం జరుగ లేదు. దీనికి తోడు మున్సిపాల్టిలో టౌన్ ప్లానింగ్ అధికారి, ఏఈ (పబ్లిక్



హెల్త్) అధికారులు కూడ ఇన్చార్జిలే ఉండటంతో పాలన గాడి తప్పుతుంది. మున్సిపాల్టీ పరిధిలో సరిపడా పారిశుద్ధ్య నిబ్బంది. నియమించక పోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ నానాటికి తీసికట్టుగా మారింది. వారులలో ఎక్కడ చెత్త అక్కడే పేరుక పోతున్నది. ప్రధాన వీధులన్నీ చెత్తమయంగా మారుతున్నాయి. దీనికి తోడు మున్సిపాల్టీ పరిధిలో పని చేసే సిబ్బందికి గత నెల జీతాలు 20 రోజులు దాటినా రాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వారం రోజులుగా ఈ వాహనాలు రాక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో చెత్త సేకరణకు 8 టాటా ఏస్లు, 2 ట్రాక్టర్లు ఉన్నాయి. మున్సిపాల్టీ పరిధిలోని 15 వార్డులలో రోజు తప్పించి రోజు ఈ వాహనాలు ఇండ్ల ముందుకు వెళితే ప్రజలు చెత్తను ఈ వాహనాలలో వేస్తారు. అయితే గత నాలుగు నెలలుగా డీజిల్ బిల్లులు సుమారు రూ.6 లక్షల వరకు పెట్రోల్ బంకులలో బకాయి ఉండంతో బంక్ యజమానులు డీజిల్ పోయడం లేదు. దీంతో డీజిల్ లేక పోవడంతో చెత్త సేకరణకు వెళ్లే వాహనాలు పూర్తిగా బంద్ అయి పోయాయి. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ ను వివరణ కోరగా నిధులు లేక ఇప్పటికే అప్పులపాలయ్యామని బిల్లులు రావడం లేదని వారు తెలిపారు

## తుంగతుర్తి ఏఎన్ఎంలు డి ఎం హెచ్ ఓ కార్యాలయం ముందు 48 గంటల పాటు నిరసన

*తుంగతుర్తి. డిసెంబర్ 20. (ప్రభాతవార్త*
తెలంగాణ ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు తుంగతుర్తి మండలం నకు చెందిన కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు 48 గంటల పాటు జిల్లా వైద్య శాఖ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. కరోనా సమయంలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించామని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమను రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పారని అన్నారు. కనీసం కాంగ్రెస్



ప్రభుత్వం తాము 18 సంవత్సరాల పైగా విధులు నిర్వర్తిస్తూ చేస్తున్న కృషిని గుర్తించి వ్రాత పరీక్ష లేకుండా తమను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు . ఈ నిరసన కార్యక్రమాన్ని 48 గంటల పాటు నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం కు అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఏఎన్ఎంలు స్వప్న. భారతి. కమల. రజిత. మమత తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరాఫ్ చేయాలి

*తుంగతుర్తి డిసెంబర్ 20. (ప్రభాతవార్త*
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి రాజ్యసభలోఅవమానకరంగా అవహేళన మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండి స్తున్నా న్ని బీఆర్ఎస్ పార్టీ తుంగ తుర్తి నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ బే షరతుగా అంబేద్కర్ గారి పై చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలతో రాజ్యాంగంపై అంబేద్కర్ గారిపై బిజెపి విధానం ఏంటో అర్థమవుతుందని తెలిపారు. మతోన్మాద దళితుల వ్యతిరేక పార్టీ బిజెపి కాదని నిరూపించుకోవాలంటే ప్రధాని నరేంద్ర మోడీకి బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందించి రాజ్యాంగ రూపకర్తను కించపరిచి మాట్లాడిన అమిత్ షాను పార్టీ నుండి తొలగించి, కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరాఫ్ చేయాలి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

## అంగన్వాడి సూపర్వైజర్ మాకొద్దంటూ సీడీపీఓకు వినతి పత్రం అందించిన అంగన్వాడీలు

*... తుంగతుర్తి డిసెంబర్ 20. (ప్రభాతవార్త*
తమను ఇబ్బందులు గురిచేస్తున్న ఈ సూపర్వైజర్ మాకొద్దంటూ అంగన్వాడీ ఉపాధ్యాయులు శుక్రవారం సిడిపిఓ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గత కొద్ది సంవత్సరాలుగా అంగన్వాడీ లో పని చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత సూపర్వైజర్ తమ విధులకు ఆటంకం కలిగిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తూ ఉందని తెలిపారు. ముఖ్యంగా అంగన్వాడి టీచర్లకు జీతాల్లో కోతలు విధించడం చాలా బాధాకరమన్నారు. సూపర్వైజర్ ను ఈ మండలం నుంచి తొలగించి వేరే మండలంలో కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు స్వరూప. మంగమ్మ మాధవి, వాణి, పూలమ్మ, ఉమా, సరిత, చంద్రకళ, భారతి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

## విద్యార్థులను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాలి

*నాగారం డిసెంబర్ 20 (ప్రభాతవార్త*



విద్యార్థులను మత్తు పదార్థాలు పారిన పడకుండా కాపాడాలని నాగారం సెక్టార్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు. శుక్రవారం నాషా ముక్త్ భారత్ కార్యక్రమాలు భాగంగా ఫణిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టం గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## యువ చైతన్య మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

*.నాగారం డిసెంబర్ 20 (ప్రభాతవార్త*



క్రాంతి యువజన సంఘం 25వ వార్షికోత్సవం పురస్కరించుకుని నిర్వహించే యువచైతన్య మహాసభ పోస్టర్లు సూర్యాపేట జిల్లా డిఎస్పి జి.రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వైద్యం ఉపాధి రాజకీయ చైతన్యం కై క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా యువ సమ్మేళనం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. జనవరి 12న మహాసభను ఉమ్మడి జిల్లా క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతి యువజన సంఘం వ్యవస్థాపకులు చిప్పలపల్లి విక్రమ్ గౌరవ అధ్యక్షులు చిప్పలపల్లి చిరంజీవి కూరం వెంకన్న చిప్పలపల్లి ఉపేందర్ దున్నపోతుల చంద్రశేఖర్ చిప్పలపల్లి నాగార్జున చిప్పలపల్లి బాలస్వామి చిప్పలపల్లి శివ పాల్వాయి క్లింటన్ పంది ప్రశాంత్ చిప్పలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్షా దిష్టిబొమ్మ దగ్ధం

*తుంగతుర్తి. డిసెంబర్ 20. (ప్రభాతవార్త*



75వరాజ్యాంగంవార్షికోత్సవం సందర్భంగా పార్లమెంటులోజరిగిన చర్చలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచేలా,దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసిన కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాద గిరిరావు తీవ్రంగా ఖండి ంచారు.శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి మాట్లాడారు.ఈ మేరకు భారత రాజ్యాంగ రూపశిల్పి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి అమిత్ షా వ్యాఖ్యలు సరికాదని అన్నారు.మనువాద దృక్పథాన్ని అమిత్ షా బయట పెట్టారని హోం మంత్రిగా కొనసాగే హక్కు లేదని అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అమిత్షా కేంద్ర హోం మంత్రి అయ్యారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అన్నారు.అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర వాదులు, మేధావు లు,లౌకిక ,సామాజిక వాదులు, విభిన్న సంఘాల వారు నిరసనలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్ మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ గడ్డం ఎల్లయ్య దేవరాజ్ బోనాల వెంకన్న ముత్తయ్య అంతయ్య తదితరులు పాల్గొన్నారు

## ఫార్ములా ఈ రేస్ పై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని మానుకోవాలి

*.మాజీ ఎమ్మెల్యే ఆలేరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హైదరాబాద్ నగరానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఏబిబి ఫార్ములా ఈ రేస్ పై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాన్ని మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటిసారి ఫిబ్రవరి 2023లో తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో హైదరాబాదులో ఫార్ములా ఈ రేసును నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్త గుర్తింపు తేవడానికి అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో ఫార్ములా ఈ రేస్ నిర్వహించినట్లు తెలిపారు. వరుసగా అయిదు సార్లు హైదరాబాద్ మోస్ట్ లివేబుల్ సిటీగా గుర్తింపు పొందిందని అన్నారు. నిర్వాహకులు అంచనాల ప్రకారం ప్రత్యక్షంగా పరోక్షంగా రెస్టారెంట్లు, ఓటరు, ప్రకటనలు, మీడియా కవరేజ్ తద్వారా 700 కోట్లకు పైగా బిజినెస్ ఫార్ములా ఈ రేస్ సమయంలో హైదరాబాదులో జరిగిందని అన్నారు. పలు దేశాలు రాష్ట్రాల నుంచి 35000 మంది పైగా హైదరాబాదుకు ఈ పిక్స్ కు వీక్షించాలని



అన్నారు. ఫార్ములా ఈ రేసును నిర్వహించిన ప్రపంచ ప్రఖ్యాత నగరాల వరసలో హైదరాబాద్ నిలిచిందని అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేస్తే బిఆర్ఎస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశం లో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు పత్తి వెంకటేష్, కుండే సంపత్, జెల్లీ నర్సింహులు, పంతం కృష్ణ, క్రే అశోక్, దయ్యాల సంపత్, గోరెమియా, సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, ప్రశాంత్, ఎండీ ఫయాజ్,టింకు,యాదగిరి పాల్గొన్నారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షాను అవమానించిన వారిపై కేసు నమోదు చేయాలి

*ఆలేరు డిసెంబర్ 20 ప్రభాతవార్త*

కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చిత్ర పటాన్ని కాలితో తంతు భువనగిరి పట్టణంలో శుక్రవారం అనుచిత వ్యాఖ్యలు చేసిన దుండగులపై కేసు నమోదు చేయాలని బిజెపి మండల ,పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్ నంద గంగేష్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరు పోలీస్ స్టేషన్లో ఎస్సై కె .రజనీకర్ కు బిజెపి మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అత్యున్నత పదవిలో ఉన్న కేంద్ర హోం శాఖ మంత్రి చిత్రపటాన్ని కాలితో తంతు అనుచిత వ్యాఖ్యలు చేసిన దుండగులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలన లో దేశాభివృద్ధిని చూసి ఓర్వలేకనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై ప్రభుత్వము



పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జాంగిర్ జిల్లా అధికార ప్రతినిధి దశరథ,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్ ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగి శ్రీనివాస్, ఐడియా శ్రీనివాస్, నాయకులు వడ్డేపల్లి కిషన్ ,వెంకటేష్ రాజు మురళి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అపర భగీరథుడు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*తుర్కపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అపర భగీరథుడని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం గోదావరి జలాలను మోటార్ల సహాయంతో నీటిని పంపింగ్ చేస్తూ చెరువులోకి నీరు వచ్చేందుకు జెసిపి లతో తీస్తున్న కట్టు కాలువలను పరిశీలించి గోదావరి జలాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే , మాజీ సీఎం చేయలేని పనిని చేసి చూపిస్తున్న బీర్ల ఐలయ్య రైతుల పాలిట అపర భగీరథుడని కొనియాడారు. మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గల పెద్ద బావి చెరువును గోదావరి జలాలతో నింపి రైతుల కుటుంబాల్లో ఆనందాన్ని



నింపేందుకు ఎనలేని కృషి చేస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధ్యాన బోయిన నవీన్, గాజే యాకూబ్, గాదే మల్లేష్, కోట కరుణాకర్, పాల్గొన్నారు

## బీజేవైఎం ఆధ్వర్యంలో రాజపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

కేంద్రమంత్రి అమిత్ షా ను అవమానపరిచే విధంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరించిన తీరుపై చర్యకు డిమాండ్ చేస్తూ శుక్రవారం రాజపేట బీజేవైఎం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రాజపేట మండల బీజేవైఎం పార్టీ ప్రధాన కార్యదర్శి కోయ మధు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో వినతిపత్రం అందజేస్తూ, భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరించిన తీరు ఫోటోను అందజేసి విలేకరులకు వివరాలు చెప్పారు. భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, ఇతర కాంగ్రెస్ నాయకులు అమిత్ షా ఫోటో పట్ల వ్యవహరించిన అవమానకర కార్యక్రమం ప్రజాస్వామికమని విమర్శించారు. ఈ సంఘటన పై విచారణ జరిపి సంబంధిత కాంగ్రెస్ నాయకులైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, కుమ్మరి లక్ష్మణ్, భగవాన్ రెడ్డి, బెడిద కృష్ణ, చింతల కృష్ణ, దాచేపల్లి శ్రీనివాసులు, గౌటి రాజు, బీరయ్య, సిద్దులు, శంకర్, మార్కశివ తదితరులున్నారు.



## కన్నులపండువగా యాదగిరీషుని సన్నిధిలో ధనుర్మాసోత్సవాలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

శ్రీయాదగిరి లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. ధనుర్మాస ఉత్సవములో భాగంగా 5వ రోజైన శుక్రవారం వేదపండితులు మాయనై మన్ను తూశాగం శెప్పెల్ నోరెంబావాయ్ పాశురాన్ని బోధించారు.





మానవుడు ఈ ప్రపంచాన్ని జయించాలి అంటే ఆ భగవానుని నమ్మి వారి మాయని అర్థం చేసుకొని మన పేరును ఊరును కాపాడుతూ ఉండాలి అని వివరించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆండాళ్ దివ్య తిరువడిఘళే శరణం అనే నామఘోషతో యాదగిరీషుని సన్నిధి మారుమ్రోగింది.




## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కు అందజేత

*ఆలేరు డిసెంబర్ 20 ప్రభాతవార్త*



ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన గుళ్ళపల్లి కావ్య ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆలేరులో 436 రూపాయలతో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకున్నారు కొద్ది రోజుల క్రితం గుళ్ళపల్లి కావ్య మరణించడంతో నామిని అయిన భర్త శ్రీనివాస్ రెండు లక్షల రూపాయల ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కును ఆలేరు శాఖ బ్యాంకు మేనేజర్ సిహెచ్ రామకృష్ణ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేయించుకున్నట్లయితే ఖాతాదారుడికి ఏమైనా వారి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మిత్ర రాజేశ్వరి, వి బి కే కొమ్ము గాని సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

*ఆలేరు డిసెంబర్ 20 ప్రభాతవార్త*



ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏబీవీపీ ఆలేరు నగర కార్యదర్శి దీపక్ చారి అన్నారు శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆలేరు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల గోడపత్రికను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 24 25 తేదీల్లో సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర స్థితి విద్యారంగ స్థితిపై తీర్మానాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి 2000 మంది కార్యకర్తలు రావడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్త బి హరీష్ కుమార్, ఆలేరు గేమ్స్ కన్వీనర్ బి సాయి, కే మనుష్, అర్జున్ ,యుగేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ పై అక్రమ కేసులు అప్రజాస్వామ్యం

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

కేటీఆర్ పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేసిన కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టడం బనాయించడం తీవ్ర ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ అభివృద్ధికి హైదరాబాద్ క్రీడల అభివృద్ధికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చిన కేటీఆర్ పై కేసు నమోదు తీవ్రంగాహేయమైన చర్య అన్నారు. సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుడు ధర్మారెడ్డి, జనార్దన్ రెడ్డి, జిల్లా మాజీ ప్రజా నిధుల అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

**- సిఐ చరమందరాజుకు వినతిపత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు**

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న విపరీతమైన ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పలువురు సిపిఎం నాయకులు పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హుజూర్‌నగర్ సిఐ చరమందరాజుకు వినతిప త్రం అందించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్‌లో అనేక రైస్ మిల్లులతోపాటు నియోజకవర్గంలో సిమెంట్ ఫ్యాక్టరీల వల్ల ట్రాఫిక్ సమస్యలు పెరిగాయని, అలాగే పట్టణ జనాభా, వ్యాపారాలు పెరిగి పోయాయని దీనివల్ల ట్రాఫిక్ సమస్య పెరిగి రోడ్డ ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని అన్నారు. పట్టణంలో ఇందిరాచౌక్, పాత బస్టాండ్ సెంటర్ల వద్ద ట్రాఫిక్‌సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, అలాగే ట్రాఫిక్



నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా సిఐని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దుగ్గి బ్రహ్మం, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, తుమ్మకొమ్మ యోనా, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్యగౌడ్, పాశం వెంకటనారాయణ,జక్కుల వెంకటేశ్వర్లు, శీలం వెంకన్న, కిశోర్‌కుమార్, దుగ్గి వేణు పాల్గొన్నారు.

## సరస్వతి దేవాలయంలో ధనుర్మాస పూజలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలోగల జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధం ప్రాజెక్ట్ సారధ్యంలో తిరుప్పావై ప్రవచనం వీనుల పసందుగా కొనసాగింది. మోక్షం పొందడం కోసం మానవులు చేసే కర్మలు ప్రతిబంధకం కాదని అనేక జన్మలు పొందడానికి మనుషులు చేసిన పాపకర్మలే కారణాలని వాటిని నిర్మూలించడానికి ప్రతి భక్తుడు భగవత్ సేవ, కీర్తన, సులభ మార్గా లని ముదుంబై దామోదరాచార్యులు తెలిపారు. అలాగే కార్యక్రమంలో భాగంగా ప్రాతఃకాలంలో శ్రీకృష్ణ శ్రీగోదా, శ్రీరామానుజ అష్టోత్తరములు, పూలు, తులసీదళా లతో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గోదాదేవి రచించిన తిరుప్పావైని మహిళలు శ్రావ్యంగా గానం చేస్తూ భక్తి పారవశ్యంతో



తన్మయత్వం చెందారు. అలాగే సా యంకాలం శ్రీకృష్ణ స్వామి, గోదాదేవి ఉత్సవ మూర్తులను పల్లకీలో వేంచేసి దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షణలు గావించారు. విష్ణు సహస్రనామ స్తోత్ర పా రాయణము జరిపి గోదాదేవి అమ్మవారికి 9రకాల పూలతో ప్రత్యేకమైన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి, అర్చకులు పురుషోత్తమశర్మ, ఆండాలు, పద్మ, సుకన్య, చంద్రకళ, శైలజ, సుగుణ, జ్యోతి, రమణమ్మ, బారతమ్మ, వెంకటరమణ, దుర్గ, కళ్యాణి మొదలైన వారు పాల్గొన్నా రు.

## శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

మేళ్లచెరువు డిసెంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా శు క్రవారం సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, ఐదవ పాశురపఠనము, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు,పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వా మి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవ ంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డి,



నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచా ర్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకట కేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనర్సింహాచారు యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మహిళల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నేరేడుచర్ల డిసెంబర్ 20 ప్రభాతవార్త

మహిళల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్న నాగిని అన్నారు శుక్రవారం నేరేడుచర్ల లోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భేటీ సమ్మాన్ రెస్పెక్ట్ ద గర్ల్స్ అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ బాలికలను మహిళలను గౌరవించినప్పుడే సమాజంఅభివృద్ధిచెందుతుందన్నారు మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవడం వలన మానవత్వం పెంపొంది ఉత్తమ సమాజం ఏర్పడుతుందన్నారు, బాలికలు ఆత్మ రక్షణ పెంపొంది ంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య డిజిఎం సుధాకర్ ఆర్ ఐ సుజిత కోఆర్డినేటర్స్ నాగేందర్ నాగేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపాల్ డి సత్యనారాయణ డీన్ విజయ్ కృష్ణ కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత పాఠశాల సిబ్బంది మురారి శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు



## కుట్ర పూరితంగా కేటీఆర్ పై అక్రమ కేసులు

నేరేడుచర్ల డిసెంబర్ 20 ప్రభాతవార్త



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయిస్తోందని హుజూర్ నగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకుడు రాపో నవీన్ ఆరోపించారు. ఆయన శుక్రవారం నేరేడుచర్ల లోనిబి.ఆర్ యస్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ వెంట రైతులు, ఐటీ, యువత ఉన్నారని పేర్కొన్నారు కేసీఆర్ పాలనలో పోలీస్ వ్యవస్థ అసెంబ్లీ సమావేశాలు పథకాలు అభివృద్ధి దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది అని అన్నారు,ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ నాయకులు ఇసుపాల పిచ్చిరెడ్డి, బి.ఆర్ యస్ వి నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇంజమూరి రాజేష్, హుస్సేన్ , పోలగాని భరత్ గౌడ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

హుజూర్ నగర్ వార్త

## ఐటిఐ కళాశాల వరకు రోడ్డు నిర్మాణం కొరకు పరిశీలన

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద ఉన్న ఐటిఐ కళాశాల వరకు నూతన రహదారి పనులు చేపట్టేందుకు అవసరమైన అంచనాల పరిశీలనలో భాగ ంగా శుక్రవారం ఆర్అండ్‌బి ఈఈ సీతారాములు, ఆర్అండ్ బి డీఈ రమేష్ లు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ సీతారాములు మాట్లాడుతూ పౌర సరఫరాలు, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని రాజీవ్ సెంటర్ నుంచి ఫణిగిరి గట్టువరకు 2.8 కిలోమీటర్ల ప్రస్తు త రహదారి అభివృద్ధితోపాటు ఆర్ అండ్ బి బైపాస్ నుండి ఐటిఐ కళాశాల వరకు 1.2 కిలోమీటర్ల వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణం మొత్తంగా 4 కిలోమీటర్ల రహదారి పనుల అభివృద్ధి కోసం అంచనాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నిధులు మంజూరు రాగానే రహదారి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపా రు. ఈ కార్య క్రమంలో ఆర్ అండ్ బి ఏఈ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, కోడి ఉపే ందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీస్‌లతో సమానం

**- సిఐ రజితారెడ్డి**

మేళ్లచెరువు డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని ఎర్రగట్టుతండాలో శుక్రవారం సిఐ రజితారెడ్డి 10 సిసి కెమెరాలను గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రజితారెడ్డి మాట్లాడుతూ ఒక్క సిసికెమెరా 100 మంది పోలీసులతో సమానం అని అన్నారు. సుమారు రూ.1 లక్ష 30 వేల ఖర్చుతో 10 సిసి కెమెరాలను గ్రామానికి బహుకరించిన దాత సోమిరెడ్డి వీరారెడ్డిని అభినందించారు. గ్రామాల్లో శాంతి భద్రతలు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఐ పరమేష్, గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ మోసిన్‌తోపాటు గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్లు లేని పేదలకు న్యాయం జరగాలి

**- ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ**

మేళ్లచెరువు డిసెంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని కందిబండ, నల్లబండగూడెం, య ుతింాజప ురంతండా, రామాపుర ం గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాలను ఎంపిడివో ఖాజా అ జ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ పథకంలో న్యాయం జరిగే విధంగా సర్వే ఉండా లని కోరారు. దరఖాస్తుదారుని కుటుంబ వివరాలు అన్నీ శ్రద్ధగా మొబైల్ యాప్‌లో నమోదు చేసి అప్‌లోడ్ చేయాలని కోరారు. ముఖ్యంగా ఇల్లు లేని నిరుపేద కు టుంబాలకు ఈ పథకంలో మేలు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శులు షేక్ రఫీద్, బండి రామకృష్ణ, గోరుగంటి దీప్తి, దొంతగాని శ్యామ్‌కుమార్‌తో పాటు గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం



చౌటుప్పల్, డిసెంబర్, 20 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బద్దం శ్రీనివాస్‌రెడ్డి-అనసూయ, మధుసూదన్‌రెడ్డి-జ్యోతిల కుమారులు అక్షిత్, కుటుంబ సభ్యులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహ, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహ, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్ తదితరులున్నారు.

# పేద ప్రజలకు సేవ చేయడమే తెలంగాణ జన సమితి లక్ష్యం

## ఎమ్మెల్సీ కోదండరాం




చౌటుప్పల్, డిసెంబర్, 20 ప్రభాతవార్త

పేద ప్రజల సమస్యలను గుర్తించి వారికి మెరుగైన సేవలు అందించేందుకు తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ అనునిత్యం పాటుపడుతుందని జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. చౌటుప్పల్‌లో తెలంగాణ జన సమితి యాదాద్రి జిల్లా ప్లీనరీని శుక్రవారం జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి కోసం పార్టీ నడిస్తే అది రాజరికం అవుతుందని, కేసీఆర్ ప్రజా సొమ్మును పూర్తిగా కొల్లగొట్టారన్నారు. చట్టం చేయకుండా డబ్బులు తీయడం చట్టానికి విరుద్ధమన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. రాష్ట్రంలో తప్పులు చేసిన నాయకులే నేడు అసెంబ్లీ‌ని అడ్డుకోవడం సరికాదన్నారు. కాగా అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిజెఎస్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దేశపాక శ్రీనివాస్ మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గంగాసాని శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డా॥నకరకంటి అశోక్, సహాయ కార్యదర్శులుగా ఆంజనేయచారి, మందాల బాలక్రిష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఈ ప్లీనరీలో రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మల్ల యాదయ్య, మండల నాయకులు బలిక నర్సింహ, జమ్మి గిరిబాబు, కొత్తపెల్లి గోవర్ధన్, గడ్డం యాదగిరి, అశోక్‌చారి, దయానందం, కూన యాదయ్య తదితరులున్నారు.

# చిన్నకొండూరులో దివీస్ నిధులతో అంగన్‌వాడి ప్రహారిగోడ నిర్మాణం

చౌటుప్పల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంకు దివీస్ యాజమాన్యం సౌజన్యంతో సమకూర్చిన రూ.9 లక్షల నిధులతో చేపట్టిన ప్రహరిగోడ నిర్మాణ పనులను శుక్రవారం గ్రామ ప్రత్యేక అధికారి పి.దీప, కార్యదర్శి సురేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని, దివీస్ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు బక్క స్వప్న శ్రీనాథ్, మాజీ ఎంపిటిసి వెంకటేశం, తిగుళ్ల పెంటయ్య, నర్సింహారెడ్డి, అంగన్‌వాడి టీచర్ కె.మాధవి, సిహెచ్.మంజుల, కారోబార్ శంకర్, దివీస్ అధికారులు బి.గోపి, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# అంగన్వాడికేంద్రాల్లోనషాముక్త భారత్

నేరేడుచర్ల డిసెంబర్ 20 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్సించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, అభ్యాస పాఠశాలలో నషాముక్త భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్లా ప్రభాకర్ రెడ్డి ,వల్లూరి శ్రీనివాస్ అంగన్వాడి టీచర్లు వెంకటరమణ పుష్ప తదితరులు పాల్గొన్నారు



# హుజూర్ నగర్ రంగస్థల కళాకారులకు ప్రతిభకు పురస్కారాలు

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణానికి చెందిన రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం కళాకారులకు ప్రతిభా పురస్కారాలను ప్రముఖ కళా సంస్థ శివాని ఆర్ట్స్ హైదరాబాద్ వారు అందించారు. శివాని ఆర్ట్స్ 15వ వార్షికోత్సవం సందర్భంగా పౌరాణిక నాటక పోటీలు ఈనెల 12 నుంచి 20వ తారీకు వరకు హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,ఎన్టీఆర్ స్టేడియం నాంపల్లిలో నిర్వహించారు.ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ శివాని ఆర్ట్స్ అధ్యక్షులు పరమేష్ ఆహ్వానం మేరకు హైదరాబాదులో డిసెంబర్ 19 న రాత్రి హుజూర్నగర్ రంగస్థలం సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ కళాబృందం నేతృత్వంలో కళాకారులు ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో శివాని ఆర్ట్స్ సంస్థ తరపున దొంతగాని సత్యనారాయణ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు అదేవిధంగా అద్భుత ప్రదర్శనలతో ప్రతిభను చాటుకున్న హుజూర్ నగర్ రంగస్థలం కళాకారులకు ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా దొంతగాని సత్యనారాయణ మాట్లాడుతూ పౌరాణిక నాటక ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు అభినందనలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించిన శివాని ఆర్ట్స్ సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు గుర్తింపు కార్డులతో పాటు అర్హులైన కళాకారులకు పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే విధంగా నిర్వాహకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ కస్తాల వీరబాబు, కళాకారులు భద్రాచలం, కస్తాల రామకృష్ణ, ములకలపల్లి శ్రీను, ఉండేటి కిషోర్, దొంతగాని మణిదీప్, ఇట్టిమల్ల వినోద్, చెరుకుపల్లి గోపి, మురళి, దాసరి సుకన్య, బీరోలు అఖిల, బీరోలు శ్వేత, సుష్మ తదితరులు పాల్గొన్నారు




# కేంద్ర మంత్రి గడ్కారీని కలిసిన ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం భూ నిర్వాసితులు

చౌటుప్పల్, డిసెంబర్, 20 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణం మీదుగా నిర్మించతలపెట్టిన ట్రిపుల్ భూ నిర్వాసితులు శుక్రవారం కేంద్ర రోడ్లు, రవాణా శాఖా మంత్రి నితిన్ జైరామ్ గడ్కారీని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌బాబులను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కలిసి విన్నవించారు. బిజెపి రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎంపీలు ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని చేసిన మొమోరండాన్ని కేంద్ర మంత్రులకు అందజేశారు. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో ఔటర్‌కు 40 కిలో మీటర్లు, ఉత్తర భాగంలో కేవలం 28 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేయడంతో చౌటుప్పల్, వలిగొండ, భువనగిరి, గజ్వేల్ తదితర ప్రాంతాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దక్షిణ భాగంలో చేపట్టిన విధంగానే ఉత్తర భాగంలో సైతం 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టడంతో చౌటుప్పల్ తదితర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సందర్భంగా ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ విషయంలో పున పరిశీలన చేసిన తగు న్యాయం చేస్తామని కేంద్ర మంత్రి గడ్కారీ హామీ ఇచ్చినట్లు భూ నిర్వాసితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, మారుపాక లింగం, దబ్బెటి రాములుగౌడ్, జాల వెంకటేశం, బోరెం ప్రకాష్‌రెడ్డి, నర్సింగరావు, మోదుగు అనిల్‌రెడ్డి తదితరులున్నారు.

# అయ్యప్ప స్వామి సన్నాదానంలో భక్తులకు అన్నదానం



చౌటుప్పల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా శుక్రవారం మలిగె శ్రీను గురుస్వామి సన్నిదానం గురుస్వాములు జంగం గౌడ్, రాజేష్‌గౌడ్, చింతల సుధాకర్‌రెడ్డి గురుస్వాములు, డా॥వీరన్న-విజయలక్ష్మీ దంపతుల కుమారుడు తనిష్క్ జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, సవ్వోజు మల్లేశం, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, పాశం భరత్, పబ్బు శ్రీకాంత్, మలిగె రవి, పొల్దాదాస్ రాజు, ఉష్కాగుల శ్రీశైలం, దేశగోని రాజు, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ, మాదగోని స్వామి, అందోజు సన్నిద్‌చారి, హర్ష, మణికంఠ తదితరులున్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా బొడ్డు గోవిందరావు నియామకం

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 20, (ప్రభాతవార్త :



తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీ మంత్రి వర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి గారి ఆదేశానుసారం మేరకు హుజూర్నగర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అరుణ్ కుమార్ దేశ్ముఖ్ గారి అధ్యక్షతన బొడ్డు గోవిందరావుకి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను మన కాంగ్రెస్ పార్టీ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ శ్రీ మల్లికార్జున్,శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గానాయకత్వంలో బలంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లానని రానున్న ఎన్నికల్లో మరియు సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తూ కేంద్ర రాష్ట్ర కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఈనెల డిసెంబర్ 28లో జరిగే కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో రామకృష్ణారెడ్డి. బాలాజీ. గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి. పూతల జానయ్య. రేపాకుల కోటయ్య .కృష్ణారెడ్డి .సైదిరెడ్డి. అనివి రెడ్డి. పులిచింతల అంజిరెడ్డి. మగ్బూల్ భాష. నాగ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి విగ్రహ ప్రతిష్ట

గరిడేపల్లి, డిసెంబర్ 20, (ప్రభాతవార్త



:మండల కేంద్రమైన గరిడేపల్లిలో సునంద రైస్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు తిప్పన విజయ్ సింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయకట్టు ప్రాంతమైన గరిడేపల్లి మండలంలో ఇటువంటి రైస్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయటం ద్వారా రైతులకు, వ్యాపారస్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. గరిడేపల్లి మండలం పూర్తి ఆయకట్టు మండలంగా గుర్తింపు ఉందని దీంతో ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ రైస్ ఇండస్ట్రీస్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. దీంతోపాటు అనేకమందికి పనులు దొరికే అవకాశం ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో అవకాశం ఉన్నప్పటికీ గరిడేపల్లి పరిసర ప్రాంతంలో ఈ రైస్ ఇండస్ట్రీస్ ను ఏర్పాటు చేయటం పట్ల యాజమాన్య కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సునంద రైస్ ఇండస్ట్రీస్ ఎండి కస్తూరి అవినాష్, కస్తూరి ఆకాష్, కస్తూరి సునంద, మహబూబ్నగర్ జిల్లా రెవెన్యూ అధికారి కేవివి రవికుమార్,మిర్యాలగూడ మాజీ మార్కెట్ చైర్మన్ ధరావత్ చిట్టిబాబు నాయక్, హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సర్వారం సహకార సంఘం మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంభిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు పెండెం వీరయ్య గౌడ్, హేమ్లనాయక్, వివిధ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## బైకు అదుపుతప్పి మృతిచెందిన బంటు గూడెం వాసి బిక్షపతి.

రాజపేట, డిసెంబర్ 20 (ప్రభాతవార్త

రాజాపేట మధిర గ్రామమైన బంటు గూడెం గ్రామానికి చెందిన గొల్లెన బిక్షపతి (55) శుక్రవారం సాయంత్రం బైకు అదుపుతప్పి తీవ్ర గాయాలపాలై మృతి చెందాడు. బంటు గూడెం సమీపంలో బైక్పై వెళ్తున్న సమయంలో అదుపు తప్పిపోవడంతో తలకు తీవ్రగాయమైన గొల్లెన బిక్షపతిని చికిత్స నిమిత్తం భువనగిరి ఆస్పత్రికి తరలించగా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి రెఫర్ చేయడంతో ప్రత్యేక వాహనంలో తరలిస్తున్న సమయంలో ఘట్కేసర్ వద్ద బిక్షపతి మృతి చెందాడు. బిక్షపతికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నాడు. కూలి పని చేసుకుంటూ బిక్షపతి కుటుంబం జీవనం కొనసాగిస్తుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజకీయ కక్షతో కేసులు పెట్టి ప్రశ్నించే గొంతులను అణచలేరు

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్20,(ప్రభాతవార్త :



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయలేక ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్న వ్యతిరేకతను డైవర్షన్ చేయడానికి కొంతకాలంగా బిఆర్ఎస్ నాయకులను కేసుల పేరుతో వేదిస్తున్నారని హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని అమరవరం లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై కేటీఆర్ సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. డ్రగ్స్, జన్వాడ ఫామ్ హౌస్ , లగచర్ల రైతుల ఉద్యమ కేసులలో సంవత్సర కాలంగా కేటీఆర్ ను ఇరికించాలని చూస్తున్నారని , రాజకీయ ఆరోపణలు చేసి అవి నిరూపించలేక పోయారని చెప్పారు .బిఆర్ఎస్ ప్రభుత్వం లో రాష్ట్ర ఇమేజ్ పెంచడం కోసం కేటీఆర్ ఫార్ములా – ఈ కార్ రేసింగ్ నిర్వహించారని అందుకోసం రూ 55 కోట్లు ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా కు చెల్లించారని పేర్కొన్నారు. ఫార్ములా – ఈ కార్ రేసింగ్ లో ఏదో అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణ చేసి కేటీఆర్ పై కేసు నమోదు చేయించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు, ఆగడాలకు నిదర్శనం అన్నారు. అక్రమ కేసులకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయని ఆయన స్పష్టం చేశారు . ఫార్ములా – ఈ కార్ రేసింగ్పై అసెంబ్లీలో చర్చకు పెడితే సమాధానం చెప్పేందుకు రెడీగా ఉన్నట్లు కేటీఆర్ వివరించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సీఎం నిరంకుశత్వానికి నిదర్శనమని ఆయన అన్నారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ లోని క్యాడర్ ను దెబ్బ తీయలేరని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేధావులు ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు ఇటువంటి కక్షపూరిత చర్యల పై స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

## జాలి ఫోనిక్స్ విధానంతో ఆంగ్ల బాషాను సులభంగా నేర్చుకోవచ్చు

**సూర్యాపేట జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జనార్ధన్**

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్20, (ప్రభాతవార్త :



జాలి ఫోనిక్స్ విధానంతో ఆంగ్లబాషను సులభంగా నేర్చుకోవచ్చునని సూర్యాపేట జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జనార్ధన్ అన్నారు . సూర్యాపేట జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జాలి ఫోనిక్స్ అమలు విధానాన్ని శుక్రవారం బూరుగడ్డ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎమ్ ఇ ఓ సైదానాయక్, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్ బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు . విద్యార్థులతో ముచ్చటించి ఆంగ్ల బాషా అభ్యసనకు జాలిఫోనిక్స్ ఏ విధంగా ఉపకరిస్తుందో తెలుసుకున్నారు. తక్కువ కాలంలో జాలిఫోనిక్స్ పద్ధతి ద్వారా పిల్లలు సొంతంగా చదవడం,రాయడం నేర్చుకోవటంతో ఉపాధ్యాయులను ప్రశంసించారు. జాలి ఫోనిక్స్ పద్ధతి ద్వారా ఆంగ్లభాష నేర్చుకోవడంలో పిల్లలకి ఆసక్తితో పాటు స్వీయ అభ్యసనకు ఇది ఉపకరిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఫోనిక్స్ అనేది విద్యార్థులకు బోధించడానికి ఒక పద్ధతి అని , ఫోనిక్స్ ను ఉపయోగించడంతో మాట్లాడే భాష , వ్రాత భాషలోని అక్షరాలు , అక్షరాల సమూహాల మధ్య సంబంధాన్ని వేగంగా అర్థం చేసుకోవటానికి ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నలబోలు శ్రీనివాసరెడ్డి, ఎస్ పద్మ , ఎమ్ రేణుక, రేపూరి శాంత, జి సుధా శ్రీ , తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీశుని సేవలో త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని త్రిపుర హై కోర్టు న్యాయమూర్తి అమర్ నాథ్ గౌడ్ శుక్రవారం కుటుంబ సమేతముగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు కార్యనిర్వాహణాధికారి భాస్కర రావు ఆధ్వర్యములో దర్శన, వేదాశీర్వచనం ఏర్పాట్లు గావించారు. దర్శనం అనంతరం దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడము పనుల నిమిత్తము రూ. 50వేల చెక్కు అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 20 (ప్రభాత వార్త:

మండల రైతంగానికి సాగునీరు అందించే బునాదిగాని కాల్వ మరుమతుల కోసం ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల. ఐలయ్య సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల చొరవతో బునదిగాని కాలువ పనులకు 265 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన



సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటాలకు పాలాభి షేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు యాస. లక్ష్మా రెడ్డి, మాజీ ఎంపీపీ తండా. మంగమ్మశ్రీశైలం, మాజీ జడ్పిటిసి కొడిత్యాల. నరేందర్ గుప్తా,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని.సిద్దులు గౌడ్,మాజీ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జన్నాయికోడే.నగేష్, పట్టణశాఖ అధ్యక్షులు పోతగాని. మల్లేష్,మాజీ ఎంపీటీసీ దీగోజు. నర్సింహాచారి,బీసీ సెల్ కట్టేకోలా.హన్మంత్,ఓబీసీ సెల్ బత్తిని ఉప్పలయ్య,కిసాన్ సెల్ నాగం లక్ష్మారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనిల్ గౌడ్,మండల విళీగి ప్రెసిడెంట్ సుభాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అంబటి.కిరణ్,మండల కాంగ్రెస్ నాయకులు పర్మాల. అంజయ్య, ఎద్దు.వెంకటేశ్వర్లు ,కొండపల్లి.ముత్యాలు,జెట్ట. ధనుంజ య,తవీటి .రాములు,ఎలగందుల.శ్రీనివాస్,టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ. ప్రెసిడెంట్ లోడి మహేష్, నాయకులు దీగోజు భరత్,నరేష్,బాస్కర్ మహేష్,రాము పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే :

ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 20 (ప్రభాతవార్త:

మండలంలోని తిమ్మాపురం,లింగరాజుపల్లి గ్రామలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుంది. లబ్దిదారుల ఎంపిక కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.



## ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తే కఠిన చర్యలు

### -తహశీల్దార్ హరిబాబు, సిఐ నాగార్జున

*మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడినా, అధికారుల విధులకు అటంకం కలిగించినా కఠిన చర్యలు చేపడతామని మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు, టూటౌన్ సిఐ పి.నాగార్జునలు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ,మండల పరిధిలో ప్రభుత్వ భూములను కబ్జాలు చేసిన వారిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు చేపడుతామన్నారు. ఇప్పటికే మిర్యాలగూడ పట్టణంలోని సర్వే నెం: 626, తాళ్లగడ్డలోని సర్వే నెంబర్లు 60,61లలో దాదాపు 12 ఎకరాలు కబ్జాలపాలైనట్లు గుర్తించామన్నారు. ఇటీవల తాళ్లగడ్డలో 60,61 సర్వే నెంబర్లలో గుర్తించిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయగా, కొందరు ఆ బోర్డులను తొలగించారని వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తెలంగాణ భూ అక్రమణ చట్టం 1905 సెక్షన్ 7(ఏ) ప్రకారం ప్రభుత్వ భూములు అక్రమించిన వారికి ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండానే అందులో ఉన్న కట్టడాలను కూల్చివేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలు అమలు చేసే క్రమంలో కబ్జాదారులు, వారి మద్దతుదారులు దౌర్జన్యానికి దిగిన, విధులకు అటంకం కలిగించినా వివిధ సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడుతామన్నారు. ముందుగా పట్టణంలో గుర్తించిన ప్రభుత్వ భూములనుస్వాధీనం చేసుకొని.అనంతరం మిర్యాలగూడ మండలంలోని వివిధ గ్రామాల్లో కబ్జాల పాలైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు.



## ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తిచేయాలి

**చెరువులన్నింటిని నీటితో నింపడం ద్వారా మొదటి దశలో 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

*నల్గొండ ప్రతినిధి (ప్రభాతవార్త) డిసెంబర్ 20*

శుక్రవారం ఆయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 37 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మరో 35 కోట్ల రూపాయలు వారం రోజుల్లో విడుదల చేయనున్నదని, అందువల్ల ఇంజనీరింగ్ అధికారులు కాలువల నిర్మాణాన్ని మార్చిలోపు పూర్తి చేయాలని, వెంటనే అన్ని చెరువులను నీటితో నింపి 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలని ఆదేశించారు. కాగా ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నకిరేకల్, మునుగోడు, నల్గొండ, తుంగతుర్తి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు సాగునీరు అందనున్న విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి ఉన్నారు.




## శిధిలావస్థలో అంగన్వాడీ కేంద్రం

### కమ్యూనిటీ హాల్ లో అంగన్వాడి కేంద్రం నిర్వహణ

*నేరేడుచర్ల డిసెంబర్ 20 (ప్రభాతవార్త)..*

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తున్న రెండవ అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఈ భవనం స్లాబ్ పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి విద్యార్థులు గదిలో నుండిబయటికి వచ్చి వరండాలో విద్యాభ్యాసం చేయాల్సి రావడంతోగత వారం రోజుల్లో చలి పెరగడంతో చలిలోనే విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు, హాల్ భవనం వరండాలో కూర్చోబెట్టి విద్యాభ్యాసం చేస్తున్నారు, అంగన్వాడీ టీచర్ మర్రి సైదమ్మ 16 విద్యార్థులకు సాంకేతిక విద్య నైపుణ్యంతో విద్యా బోధన చేస్తూ ఆట పాటలు నేర్పిస్తుంది, విద్యార్థులతో పాటు బాలింతలు ఐదుగురు గర్భిణీ స్త్రీలు ఇద్దరు ఆరు నెలల వాళ్లు మూడు సంవత్సరం లోపు వారు మరో 16 మంది ఉన్నారు వీరందరికీ అంగన్వాడీ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే బాలామృతం గుడ్లు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రోజువారి మెనూ ప్రకారం అంగన్వాడి సెంటర్లో పోషకాహారం అందిస్తున్నారు శిథిలమైన భవనం లో చిన్నారులకు విద్యా బోధన సక్రమంగా చేయలేక, బాలింతలకు గర్భిణీలకు ప్రభుత్వం అందించే పథకాలను అందించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ప్రభుత్వం గమనించి ఈ అంగన్వాడీ కేంద్రానికి పక్కా భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు



## ప్రభుత్వ విప్‌ను ఐలయ్యను కలిసిన టీఈఈ 1104 నాయకులు

*యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త :*

ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ సభ్యుడు బీర్ల ఐలయ్యను శుక్రవారం టీఈఈ 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబు ఆధ్వర్యంలో కార్యవర్గం బంజారాహిల్స్, హైదరాబాద్ నందు మర్యాదపూర్వకంగా కలిసారు. జనవరి 4న యాదగిరిగుట్ట నందు జరిగే టీఈఈ 1104 యూనియన్ నూతన సంవత్సర 2025 డైరీ ఆవిష్కరణ మహోత్సవానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీఈఈ 1104 యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ పి. యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ జె.వెంకటేష్ , ట్రెజరర్ ఎ. శ్రీనివాసరెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ షకీల్ బేగ్, డివిజన్ సెక్రటరి టి .రమేష్ రెడ్డి, సీనియర్ 1104 నాయకులు పి.సత్యనారాయణ ,యస్ బాబూరావు పాల్గొన్నారు.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. డిసెంబర్ 20 (ప్రభాతవార్త):*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మ నాభ చార్యులు, రామా చార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజగోపురం నిర్మాణం పనులు నాణ్యవంతంగా చేయాలి

### - దేవాదాయ శాఖ డీఈ రాజేశ్వరరావు

*మేళ్లచెరువు డిసెంబర్ 20 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న దక్షిణ ఐదు అంతస్తుల రాజగోపుర నిర్మాణ పనులను శుక్రవారం దేవాదాయశాఖ డీఈ రాజేశ్వరరావు పరిశీలించారు. రాజగోపురం నాణ్యవంతంగా, శాస్త్రోక్తంగా, సాంప్రదాయంగా నిర్మించాలని కోరారు. శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకొని అభిషేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కిరణ్‌కుమార్, స్థపతి దామోదరావారి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, వీరబాబు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



